ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400


# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

www.prajaveekshanam.in | సంపుటి:16 | సంచిక :296 | 20 ఆదివారం సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari


PJV
ప్రజా వీక్షణం టీవి
Subscribe



## పోటీ నుంచి వైదొలగినట్లు ప్రకటన.. గంటల్లోనే మనసు మార్చుకున్న మమతా బెనర్జీ పార్టీ అభ్యర్థి

- రెజీనగర్ ఉపఎన్నిక బరి నుంచి తప్పుకున్న మమత అభ్యర్థి
- కొన్ని గంటలకే నిర్ణయం మార్చుకొని మళ్లీ పోటీ చేస్తున్నట్లు ప్రకటన
- మమత బెనర్జీ పట్టుబట్టడంతోనే వెనక్కి వచ్చిన రబీఉల్ ఆలమ్ చౌదరి
- నందిగ్రామ్‌లోనూ మమత వర్గానికి వరుస ఎదురుదెబ్బలు

...మిగతా 2 లో...

- 20వ రోజ్‌గార్ మేళాలో 51,000 మందికి పైగా నియామక పత్రాల పంపిణీ
- భారత్ ప్రపంచంలో మూడో అతి పెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరణ
- చిన్న నగరాల్లోనూ స్టార్టప్‌లు వస్తుండటం శుభపరిణామం అన్న ప్రధాని
- రూ. లక్ష కోట్లతో ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన ప్రారంభం
- కొత్తగా చేరిన ఉద్యోగులకు నిరంతర అభ్యాసంపై ప్రధాని మోదీ సూచన

# భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం



దేశ యువత సామర్థ్యానికి, వారి సత్తాకు దేశంలోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థే ఒక గొప్ప ఉదాహరణ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఒకప్పుడు కేవలం పెద్ద నగరాలకే పరిమితమైన స్టార్టప్‌ల కథ ఇప్పుడు చిన్న పట్టణాలకు, నగరాలకు కూడా విస్తరించిందని ఆయన పేర్కొన్నారు. 20వ రోజ్‌గార్ మేళా సందర్భంగా శనివారం ఆయన వివిధ ప్రభుత్వ సంస్థలకు కొత్తగా ఎంపికైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల నుంచి 51,000 మందికి పైగా యువతకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "భారతదేశం నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా నిలిచింది. గుర్తించబడిన స్టార్టప్‌లలో దాదాపు సగం టైర్-2, టైర్-3 నగరాల్లోనే ఉన్నాయి. ఇది భారతదేశ నూతన ఆర్థిక వ్యవస్థలో గ్రామాలు, పట్టణాలు, చిన్న నగరాల నుంచి వచ్చిన యువత కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని చూపిస్తోంది" అని వివరించారు. చిన్న పట్టణాలకు చెందిన యువత తమ సొంత ఆలోచనలతో కొత్త కంపెనీలను స్థాపిస్తూ, తమతో పాటు ఇతర యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఉపాధి అవకాశాలను వేగంగా విస్తరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ స్పష్టం చేశారు.



## ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు: హరీశ్‌రావు

- శ్రీశైలం నుంచి 84 టీఎంసీలు వాడామన్నది పచ్చి అబద్ధం
- గత మూడేళ్లలో ఏపీ 718, తెలంగాణ కేవలం 216 టీఎంసీలే వాడిందన్న హరీశ్ రావు
- రాష్ట్ర చరిత్రలోనే ఈ ఏడాది అత్యల్పంగా కృష్ణా జలాల వినియోగం
- నీళ్లు, మోటార్లు ఉన్నా ప్రభుత్వం వాడుకోలేకపోయిందని విమర్శ

మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు.

...మిగతా 2 లో...

# కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత...



- హుబ్బళ్లి పర్యటనలో అస్వస్థతకు గురైన అమిత్ షా
- మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గైర్హాజరు
- వైద్యుల సూచన మేరకు హోటల్‌లోనే విశ్రాంతి
- ఆయన స్థానంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

కర్ణాటక పర్యటనలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుబ్బళ్లిలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమానికి ఆయన హాజరు కాలేకపోయారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో ఆయన హోటల్‌కే పరిమితమయ్యారు. హుబ్బళ్లిలోని కేఎల్ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసవిర్మఠ్ మెడికల్ కాలేజీ నూతన భవనాన్ని, 1,200 పడకల కేఎల్ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను అమిత్ షా ప్రారంభించాల్సి ఉంది. రూ.700 కోట్ల వ్యయంతో ఈ మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమం నిమిత్తం షెడ్యూల్ ప్రకారమే శుక్రవారం రాత్రి ఆయన హుబ్బళ్లి చేరుకుని ఒక హోటల్‌లో బస చేశారు. అయితే, శనివారం ఉదయం ఆయన అనారోగ్యానికి గురికావడంతో ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. అమిత్ షా గైర్హాజరీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యా శాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనారోగ్య కారణాల వల్లే అమిత్ షా ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని కేఎల్ఈ సొసైటీ ఛైర్మన్ ప్రభాకర్ కోరే స్పష్టం చేశారు.

## వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి

# ప్రజలను కోరిన సీఎం రేవంత్

- ప్రాజెక్టును పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఏఏఐకి భూమి అప్పగింత
- మూడు ప్యాకేజీలుగా పనులు, డిసెంబర్‌లో శంకుస్థాపన చేసేందుకు ప్రణాళిక

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వరంగల్ (మామునూరు) విమానాశ్రయానికి సముచితమైన పేరును సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ ప్రాజెక్టును తమ ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ...మిగతా 2 లో...



# దానం నాగేందర్‌పై కోర్టు తీర్పు...

## కేసీఆర్‌కు చెంపపెట్టు అన్న మహేశ్ కుమార్ గౌడ్

- తెలంగాణలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది కేసీఆరేనని విమర్శ
- ప్రభుత్వాలను కూల్చివేయడం బీజేపీకి అలవాటుగా మారిందని ఆగ్రహం
- దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ నాశనం చేస్తోందని మండిపాటు
- ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్‌దేనని ధీమా



దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్ కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు బీఆర్ఎస్, కేసీఆర్‌కు చెంపపెట్టు లాంటిదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని తీవ్రంగా విమర్శించారు. కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, ఎన్నిక జరిగితే ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్‌దేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "గతంలో టీడీపీ టికెట్‌పై గెలిచిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను, కాంగ్రెస్ టికెట్‌పై గెలిచిన సబిత ఇంద్రారెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకుని మంత్రి పదవులు ఇచ్చింది కేసీఆర్ కాదా?" అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ నాశనం చేస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్, బీజేపీ ఇద్దరూ ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

## వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారు: కిషన్ రెడ్డి

- పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అన్న కిషన్ రెడ్డి
- గతంలో సబిత, తలసాని రాజీనామా చేయకుండానే కేసీఆర్ వారికి మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపాటు
- భూదందాలు, అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయని విమర్శ



ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రికిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాదులో మీడియాతో మాట్లా డిన ఆయన... ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖరరెడ్డి, తెలంగాణలో కేసీఆర్ ప్రజాస్వామ్య సూత్రాలను పక్కనబెట్టి ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారని ఆరోపించారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లకు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండానే మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారని, బీజేపీ శ్రేణులు జరిపిన నిరంతర న్యాయపోరాటం వల్లే ఆయనపై అనర్హత వేటు ముప్పు వచ్చిందని స్పష్టం చేశారు. ...మిగతా 2 లో...

## కేటీఆర్ ఫామ్‌హౌస్ వైపు బయలుదేరిన కాంగ్రెస్ ఎంపీలు, కీలక నేతలు..

# భారీగా పోలీసుల మోహరింపు

- జన్వాడలోని కేటీఆర్ ఫామ్‌హౌస్ వద్ద ఉద్రిక్తత
- ప్రజాభవన్ నుంచి అక్కడకు బయలుదేరిన కాంగ్రెస్ నేతలు
- భూములను ఆక్రమించారంటూ కాంగ్రెస్ నేతల ఆరోపణ



రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం జన్వాడలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సంబంధించినదిగా చెబుతున్న జన్వాడ ఫామ్‌హౌస్, ఆ పరిసర ప్రాంతాల్లోని భూముల కేటాయింపులపై నిజానిజాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కాంగ్రెస్ ఎంపీలు, ముఖ్య నాయకులు ప్రజాభవన్ నుంచి అక్కడికి బయలుదేరారు. బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుల కుటుంబాలు నిబంధనలకు విరుద్ధంగా భూములను ఆక్రమించారనే ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ బృందం ఈ పర్యటనకు పిలుపు నిచ్చింది. కాంగ్రెస్ నేతల పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు, గొడవలు చోటు చేసుకోకుండా పోలీసు యంత్రాంగం ఫామ్‌హౌస్ పరిసరాల్లో ముందస్తుగా భారీగా బలగాలను మోహరించింది. మార్గమధ్యంలో ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. మరోవైపు, జన్వాడ ఫామ్‌హౌస్ భూమి తన సొంత ఆస్తి అని, కేటీఆర్‌కు అందులో ఎటువంటి యజమాని హక్కులు లేవని, కేవలం లీజుకు మాత్రమే ఇచ్చానని యజమాని ప్రదీప్ రెడ్డి నిన్న స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

# భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం

మొదటిపేజీ తరువాయి

"ఈ లక్ష్యంతోనే సుమారు రూ. 1 లక్ష కోట్లతో 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'ను ప్రారంభించాం. ఈ పథకం ద్వారా దాదాపు 2 కోట్ల మంది యువత తొలిసారిగా ఉద్యోగ రంగంలోకి ప్రవేశించే అవకాశం లభిస్తుంది. మొదటిసారి ఉద్యోగంలో చేరేవారికి రూ. 15,000 వరకు ప్రోత్సాహకం అందించడంతో పాటు, కొత్త ఉద్యోగాలను సృష్టించే యాజమాన్యాలకు కూడా ప్రోత్సాహకాలు ఉంటాయి" అని తెలిపారు.ప్రభుత్వ వ్యవస్థలో భాగం కాబోతున్న నూతన ఉద్యోగులకు ప్రధాని కీలక సూచనలు చేశారు. "మీరు, మీ తల్లిదండ్రులు ఎదుర్కొన్న ఇబ్బందులు, కష్టాలు దేశంలోని ఏ పౌరుడూ ఎదుర్కోకుండా చూడటమే మీ లక్ష్యం కావాలి. ప్రభుత్వ సేవలో చేరిన వెంటనే ఈ మిషన్‌ను మీరు చేపట్టాలి" అని పిలుపునిచ్చారు. నిరంతరం నేర్చుకోవడం, కొత్త నైపుణ్యాలు, టెక్నాలజీని అందిపుచ్చుకోవడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఇందుకోసం 'మిషన్ కర్మయోగి'ని రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే 1.70 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు కర్మయోగి' ప్లాట్‌ఫామ్‌లో చేరారని, కొత్తగా చేరే వారి కోసం 'కర్మయోగి ప్రారంభ్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని సిద్ధం చేశామని వివరించారు. మీరు మిమ్మల్ని ఎంతగా మెరుగుపరుచుకుంటే, దేశ పౌరులకు అంత మెరుగైన సేవలు అందించగలరని ప్రధాని పేర్కొన్నారు.

# తెలుగు సినిమాను చెన్నై నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నటుడు అక్కినేని నాగేశ్వరరావు

### -ఎన్టిఆర్ తో పాటు తెలుగు సినిమాకి మూల స్తంభంగా నిలిచిన ఏఎన్ఆర్

### -ఏఎన్ఆర్ ను పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్ అవార్డులతో సత్కరించిన భారత ప్రభుత్వం

### -నేడు ఆయన జయంతి

ఒక రైతు కుటుంబంలో పుట్టి, నాటకరంగం ద్వారా వెండితెర మీదకు వచ్చిన వ్యక్తి అక్కినేని నాగేశ్వరరావు.తెలుగు సినిమా తొలినాళ్ళ అగ్రనాయకులలో ఆయన ఒకడు.తెలుగు నటుడిగా, నిర్మాతగా, మనిషిగా, సంఘజీవిగా కూడా అక్కినేని తనవంతు కృషి చేశాడు.సుమారు 255 చిత్రాల్లో నటించాడు. నాటకాలలో స్త్రీ పాత్రల ద్వారా ప్రాముఖ్యత పొందాడు. ధర్మపత్ని సినిమాతో అతడి సినీజీవితానికి తెరలేచింది. అప్పటినుండి రకరకాల తెలుగు, తమిళ సినిమాలలో 75 సంవత్సరాలకు పైగా నటించాడు. ఎన్టిఆర్ తో పాటు తెలుగు సినిమాకి మూల స్తంభంగా నిలిచారు. మూడు ఫిల్మ్ ఫేర్ తెలుగు అత్యుత్తమ నటుడు పురస్కారాలు అందుకున్నాడు. భారతీయ సినీరంగంలో చేసిన కృషికి దేశంలో పౌరులకిచ్చే రెండవ పెద్ద పురస్కారమైన పద్మ విభూషణ్ పురస్కారంతో పాటు భారత సినీరంగంలో జీవిత సాఫల్య పురస్కారమైన దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు పొందాడు. ఎన్టీరామారావుతో కలిసి 14 సినిమాల్లో నటించాడు. దాసరి నారాయణరావు ఎన్.టి రామారావు అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినిమాకు రెండు కళ్ళని వ్యాఖ్యానించాడు. ఈయన తెలుగు సినిమాను చెన్నై నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాడు. తెలుగు సినిమాలో అరుదైన నటుడిగా గుర్తింపు పొందాడు. వ్యక్తిగతంగా ఆయన నాస్తికుడు. అయినా ఎన్నో భక్తి సినిమాలలో నటించాడు. కొడుకు నాగార్జున, మనవడూ నాగచైతన్యతో కలిసి నటించిన మనం సినిమా ఆయన నటించిన చివరి చిత్రం. అక్కినేని 100వ జయంతి సందర్భంగా అక్కినేని స్మారక తపాలా స్టాంపు విడుదల చేశారు.అక్కినేని నాగేశ్వరరావు కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా నందివాడ మండలం రామాపురంలో 1924 సెప్టెంబరు 20 న అక్కినేని వెంకటరత్నం, పున్నమ్మ దంపతులకు జన్మించాడు. చిన్ననాడే నాటకరంగం వైపు ఆకర్షితుడై అనేక నాటకాలలో స్త్రీ పాత్రలను ధరించాడు. అక్కినేనితో అన్నపూర్ణ వివాహం 1949 ఫిబ్రవరి 18న జరిగింది. ఆమె పశ్చిమగోదావరి జిల్లా దెందులూరులో 1933 ఆగస్టు 14న జన్మించింది. వారికి ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు, అక్కినేని వెంకట్, నాగార్జున, సత్యవతి, నాగ సుశీల, నాగ సరోజ.భార్య పేరుతో అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించాడు. అన్నపూర్ణ స్టూడియోస్ బేనర్ ద్వారా, కుమారుడు అక్కినేని నాగార్జున, మనవళ్లు సుమంత్, అఖిల్ సహా పలువురు నటీనటుల్నీ, దర్శకుల్నీ పరిచయం చేశాడు. ఆయన భార్య అన్నపూర్ణ 2011 డిసెంబరు 28 న మరణించింది. ప్రముఖ చిత్రనిర్మాత ఘంటసాల బలరామయ్య విజయవాడ రైల్వే స్టేషన్లో అక్కినేనిని చూసాడు. ఆ తరువాత సినిమాలకు పరిచయం చేసాడు. చిన్నప్పటి నుండి నాటకాల మీద వున్న ఆసక్తి తోనే 1941 లో పి.పుల్లయ్య దర్శకత్వంలో వచ్చిన ధర్మపత్ని చిత్రం ద్వారా బాల నటుడిగా పరిచయమయ్యాడు. ఆ తర్వాత 1944 లో ఘంటసాల బలరామయ్య తెరకెక్కించిన సీతారామ జననం సినిమాలో పూర్తి స్థాయి కథానాయకుడిగా నటించాడు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో కలిపి 256 సినిమాల్లో నటించాడు. తెలుగు చలనచిత్ర రంగములో తన సహనటుడు నందమూరి తారక రామారావుతో కలిసి 14 నటించిన సినిమాలు ఆర్థికంగా విజయం పొందడమే గాక, అగ్రశ్రేణి నటుల కలయికకు నాంది వేసినారు. అతను అందు కున్నాడు - 1977 లో ఆంధ్ర విశ్వవి ద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్, కళాప్రపూర్ణ అవార్డు,2011లో భారత ప్రభుత్వం నుండి పద్మవిభూషణ్,1988లో భారత ప్రభుత్వం నుండి పద్మ భూషణ్,1968లో భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ అవార్డులు పొందారు.1980లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి రఘుపతి వెంకయ్య నాయుడు అవార్డు,1991లో భారత రాష్ట్రపతి ఆర్. వెంకట్రామన్ నుండి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు స్వీకరించారు. 1996 లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం తో పాటు ఎన్నో అవార్డు లు పొందారు.మనిషిగా, సంఘజీవిగా కూడా అక్కినేని తనవంతు కృషి చేశాడు. గుడివాడలోని కళాశాలకు భూరి విరాళమిచ్చినందుకు ఆ కళాశాలక అక్కినేని నాగేశ్వరరావు పేరిట ఏఎన్ఆర్ కళాశాల అని నామకరణం పెట్టారు. తాను చదువుకోలేనందుకే పేదరికంలో ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు, విరాళాలు ఏర్పాటు చేశాడు. విరాళాల రూపంలోనే కాకుండా సమాజ నిర్మాణానికి తోడ్పడడానికి సుడిగుండాలు, మరో ప్రపంచం వంటి సందేశాత్మక చిత్రాలను ఆదుర్తి సుబ్బారావుతో చక్రవర్తి చిత్ర పతాకంపై నిర్మించాడు. అక్కినేని నాగేశ్వరరావు 91 సంవత్సరాల వయసులో 2014, జనవరి 22 న మరణించాడు. అర్ధరాత్రి దాటాక ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండడంతో కుటుంబసభ్యులు 2.45 గంటల సమయంలో బంజారాహిల్స్ లోని కేర్ ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. పదినిమిషాలకే డా. సోమరాజు వైద్యుల బృందంతో పరిశీలించగా మృతిచెందారని నిర్ధారణ అయింది.ఆయన అంతిమయాత్రకు చాలామంది సినీ ప్రముఖులు వచ్చి నివాళులర్పించారు. అక్కినేని నాగేశ్వరరావు మరణం తెలుగు సినిమాకు తీరని లోటని పేర్కొన్నారు.తపాలా శాఖ 19-09-2018 న పద్మవిభూషణ్ డా. అక్కినేని నాగేశ్వరరావు 95వ జయంతి సందర్భంగా ఒక ప్రత్యేక తపాలా కవర్ ను విడుదల చేసారు.100వ జయంతి సందర్భంగా అక్కినేని స్మారక తపాలా స్టాంపును 2024, సెప్టెంబరు 20న హైదరాబాద్ డాక్ సదన్ లో విడుదల చేశారు. .




# గణేష్ నిమజ్జనానికి పటిష్టమైన ఏర్పాట్లు

### -అన్ని శాఖల సమన్వయంతో చర్యలు

### -గణేష్ నిమజ్జన మార్గం, స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

**మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం, సెప్టెంబర్ 19:**



గణేష్ నిమజ్జనానికి పటిష్టమైన ఏర్పాట్లను అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టామని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ తెలిపారు.గణేష్ నిమజ్జన మార్గం,నిమజ్జన స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ శనివారం పరిశీలించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, ఎల్లంకి వంశీధర్ లతో కలిసి సర్కిల్ ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, సబ్ ఇన్స్పెక్టర్ ఎన్ సందీప్ ఇతర పోలీస్ శాఖ అధికారులతో గోదావరి నది వద్ద ఏర్పాట్లు గణేష్ నిమజ్జన మార్గం, నిమజ్జన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా నిమజ్జన మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మున్సిపల్ శాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. నిమజ్జన మార్గంలో పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణతో పాటు భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గణేష్ నిమజ్జన కార్యక్రమం సజావుగా, ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల రమేష్ గారు, లైశెట్టి రాజు, గౌతమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గుండా రాజు, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ చైర్మన్ వంగల తిరుమలేష్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి ప్రజలను కోరిన సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లు, కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించిందని, ప్రజలకు అత్యవసరమైన విమానాశ్రయ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఆ భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఏఏఐ) అప్పగించినట్లు తెలిపారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉపాధి, పెట్టుబడులకు ఒక నూతన ముఖద్వారమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానమవుతున్న తెలంగాణకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. మూడు ప్యాకేజీల్లో పనులు విమానాశ్రయ నిర్మాణ పనులను ఏఏఐ మూడు ప్యాకేజీలుగా చేపడుతోంది. మొదటి ప్యాకేజీలో 953 ఎకరాల ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణం, రెండో ప్యాకేజీలో రన్‌వే, పార్కింగ్, డ్రైనేజీ వ్యవస్థల పనులు ఉంటాయి. మూడో ప్యాకేజీలో భాగంగా రూ. 213.59 కోట్ల అంచనా వ్యయంతో టెర్మినల్ భవనం, ఏటీసీ టవర్, ఫైర్ స్టేషన్, పవర్ సబ్‌స్టేషన్లను నిర్మించనున్నారు. వీటికి సంబంధించిన టెండర్లను నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డిసెంబర్‌లో విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చినవి కావని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థత వల్ల ఏర్పడిన కాంగ్రెస్ మార్క్ కరవు అని ఆయన ఆరోపించారు. కృష్ణా జలాలు వినియోగంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు.శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, ఈ ఏడాది శ్రీశైలం నుంచి 84 టీఎంసీల నీటిని వినియోగించుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పేర్కొనడం పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. వాస్తవానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటివరకు కేవలం 8 టీఎంసీల నీటిని మాత్రమే మళ్లించారని ఆయన స్పష్టం చేశారు. కల్వకుర్తి పథకంలోని ఐదు మోటార్లలో కేవలం రెండే పని చేస్తుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.గత మూడేళ్లలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ 718 టీఎంసీల నీటిని వినియోగించుకోగా, తెలంగాణ కేవలం 216 టీఎంసీలకే పరిమితమైందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే అత్యంత తక్కువ స్థాయిలో కృష్ణా జలాలను వినియోగించుకోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు."నీళ్లు అందుబాటులో ఉన్నాయి, ఎత్తిపోసేందుకు మోటార్లు సిద్ధంగా ఉన్నాయి. అయినప్పటికీ నీటిని మళ్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. అందుకే ఇది కాలం తెచ్చిన కరవు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరవు" అని ఆయన ఎద్దేవా చేశారు. ఏపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు, వెలిగొండ ప్రాజెక్టుల ద్వారా అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నా, తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండటం దారుణమని దుయ్యబట్టారు.

# పోటీ నుంచి వైదొలగినట్లు ప్రకటన.. గంటల్లోనే మనసు మార్చుకున్న మమతా బెనర్జీ పార్టీ అభ్యర్థి

మొదటిపేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్ ఉప ఎన్నికల రాజకీయాలు నాటకీయ పరిణామాలతో ఒక్కసారిగా వేడెక్కాయి. శనివారం ఉదయం మమత బెనర్జీకి షాకిస్తూ పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన రెజీనగర్ అభ్యర్థి రబీఉల్ ఆలమ్ చౌదరి, కొన్ని గంటల వ్యవధిలోనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. మమత బెనర్జీ స్వయంగా చొరవ చూపి పట్టుబట్టడంతో ఆయన తిరిగి పోటీలో నిలిచేందుకు అంగీకరించారు.శనివారం ఉదయం, రాష్ట్ర యంత్రాంగం తమ పార్టీ కార్యకర్తలను వేధిస్తోందని, తమకు అధికారిక పార్టీ గుర్తును కేటాయించలేదని ఆరోపిస్తూ రబీఉల్ ఆలమ్ చౌదరి ఉప ఎన్నిక బరి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ పరిణామం మమత వర్గంలో తీవ్ర గందరగోళానికి దారితీసింది. అయితే, వెంటనే రంగంలోకి దిగిన మమత బెనర్జీ ఇతర సీనియర్ నాయకులతో కలిసి ఆయనతో చర్చలు జరిపారు. పార్టీ అధిష్ఠానం ఒత్తిడితో తన మనసు మార్చుకున్న రబీఉల్, తాను పోటీలో కొనసాగుతున్నట్లు మధ్యాహ్నం స్పష్టం చేశారు.అక్టోబర్ 6న రెజీనగర్‌తో పాటు నందిగ్రామ్‌లోనూ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే నందిగ్రామ్‌లో మమత వర్గం అభ్యర్థిగా ప్రకటించిన సంచితా ప్రధాన్ డే, ముఖ్యమంత్రి సువేందు అధికారిని కలిసిన అనంతరం తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో అక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి మమత మద్దతు ప్రకటించగా, ఆ కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌ను 2007 నాటి ఓ పాత హత్య కేసులో పోలీసులు అరెస్ట్ చేయడం గమనార్హం.తృణమూల్ కాంగ్రెస్‌లో తలెత్తిన చీలిక కారణంగా ఎన్నికల సంఘం పార్టీ పేరును, గుర్తును తాత్కాలికంగా స్తంభింపజేసింది. మమత వర్గానికి "మమత ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్" పేరుతో "ఫుట్‌బాల్ ప్లేయర్" గుర్తును, ప్రత్యర్థి వర్గానికి "డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్" పేరుతో "ఎన్వలప్ కవరు" గుర్తును కేటాయించింది. కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాలు చేస్తూ మమత బెనర్జీ ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పరిణామాల మధ్య బెంగాల్ ఉప ఎన్నికలు సర్వత్రా ఉత్కంఠ రేపుతున్నాయి.

# వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహి ంచారు: కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ భూదందాలు, అవినీతిలోనే పోటీపడుతున్నాయని... 'దోచుకోవడం-దాచుకోవడం' తప్ప ప్రజాక్షేమం పట్టడం లేదని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలనపై అనేక అవినీతి ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పటివరకు వారిపై ఏలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా 'మ్యాచ్ ఫిక్సింగ్' రాజకీయాలు నడుపుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇరు పార్టీలు పరస్పరం నాటకాలు ఆడుతున్నాయని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఏ ప్రాతిపదికన ఇచ్చారో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే ఏ ఎన్నికలకైనా బీజేపీ సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు.

# మెట్టగూడెంలో తీరిన తాగునీటి కష్టాలు..

## చొరవ చూపిన బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాల

**మెట్టగూడెం సెప్టెంబర్ 19(ప్రజా వీక్షణం)**

ప్రజల సమస్యలపై నిరంతరం స్పందించడమే నిజమైన నాయకత్వ లక్షణమని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాల మరోసారి నిరూపించారు. మెట్టగూడెం గ్రామంలో విద్యుత్ పోల్ ఏర్పాటు పనుల సందర్భంగా జరిగిన అనుకోని ప్రమాదం వల్ల గ్రామానికి నీటిని అందించే ప్రధాన వాటర్ పైప్‌లైన్ పూర్తిగా దెబ్బతింది. దీనివల్ల గత మూడు రోజులుగా పంచాయతీ తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయి, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మంచినీరు లేక అల్లాడుతున్న ప్రజల దీనస్థితిని తెలుసుకున్న వంకా కాంచనమాల వెంటనే రంగంలోకి దిగి సమస్య పరిష్కారానికి నడుం బిగించారు.గ్రామంలో గత మూడు రోజులుగా ఒక్క చుక్క నీరు కూడా రాకపోవడంతో మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర అష్టకష్టాలు పడ్డారు. తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లవలసి రావడం, నిత్యవసర అవసరాలకు నీరు దొరకకపోవడంతో గ్రామస్థులు ఆందోళన చెందారు. పంచాయతీ అధికారులు స్పందించడంలో జరుగుతున్న జాప్యాన్ని గుర్తించిన స్థానికులు ఈ విషయాన్ని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాల దృష్టికి తీసుకెళ్లారు.అలాగే గ్రామస్థుల నుంచి సమాచారం అందుకున్న వెంటనే వంకా కాంచనమాల బాధ్యతాయుతంగా స్పందించారు. సమస్య తీవ్రతను అధికారులకు వివరించి, వెంటనే క్షేత్రస్థాయికి చేరుకోవాలని ఆదేశించారు. పంచాయతీ అధికారులతో మరియు సంబంధిత సిబ్బందితో స్వయంగా ఫోన్లోనూ, నేరుగానూ మాట్లాడి జాప్యానికి తావులేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు.కేవలం మాటలకే పరిమితం కాకుండా, స్వయంగా తానే దగ్గరుండి పైప్‌లైన్ మరమ్మతు పనులను పర్యవేక్షించారు. కూలీలు, సాంకేతిక సిబ్బందిని సమన్వయం చేస్తూ వేగవంతంగా పనులు జరిగేలా చూశారు. ఆమె చొరవ మరియు పర్యవేక్షణ ఫలితంగా యుద్ధప్రాతిపదికన కొత్త పైప్‌లైన్ వేయడం జరిగి, నీటి సరఫరా పునరుద్ధరించబడింది.దాదాపు మూడు రోజులుగా తాగునీటి కోసం పడ్డ ఇబ్బందులు తొలగిపోవడంతో మెట్టగూడెం గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. కష్టకాలంలో తమను ఆదుకోవడానికి ముందుకొచ్చి, వ్యక్తిగతంగా చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించిన బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాలకు గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవ తీసుకోవాలి.. గ్రీన్‌ఫీల్డ్ హైవే బాధితుల ఆందోళన!

## ఎకరాకు రూ.50 లక్షల నష్టపరిహారం, ప్రత్యామ్నాయ భూమి ఇవ్వాలని రైతుల ధర్నా!

**లింగపాలెం మండలం సెప్టెంబర్ 19(ప్రజా వీక్షణం)**

ఖరగ్‌పూర్ నుంచి అమరావతి మీదుగా వెళ్లనున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి సంబంధించి ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ఆసన్నగూడెంలో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆసన్నగూడెం, వేములపల్లి, ముడిచెర్ల గ్రామాలకు చెందిన రైతులు శనివారం ఆసన్నగూడెంలో భారీ ధర్నా నిర్వహించారు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఖరగ్‌పూర్ – అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే తమ గ్రామాల పరిధి నుంచి వెళ్తుందని తెలుస్తోందని రైతులు తెలిపారు. ఇప్పటికే తమ వద్ద ఉన్న కొద్దిపాటి వ్యవసాయ భూముల్లో పామాయిల్, కోకో, కొబ్బరి, వరి తదితర పంటలను సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామని చెప్పారు. ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రపోజల్ మ్యాప్ మారిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు.అభివృద్ధికి తాము ఎప్పటికీ వ్యతిరేకం కాదని, అయితే తమ జీవనాధారమైన వ్యవసాయ భూములను ప్రభుత్వం సేకరిస్తే కుటుంబాల జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం క్రింది డిమాండ్లను పరిశీలించి న్యాయం చేయాలని కోరారు అలాగే భూములు సేకరించే పరిస్థితిలో రైతులకు ఎకరాకు రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు నష్టపరిహారం అందించాలని అన్నారు. అంతేకాకుండా వేములపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ లేదా స్టేట్ ఫారెస్ట్ భూముల్లో సాగు చేసుకునే అవకాశం కల్పించాలని మరియు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం పూర్తయిన తర్వాత తోటలు, వ్యవసాయ భూములకు వెళ్లేందుకు సరైన మార్గాలు లేకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు.గతంలో రేచర్ల గ్రామం సమీపంలో హైవే నిర్మాణం కారణంగా రైతులు పడ్డ ఇబ్బట్లను ఉదాహరణగా చూపుతూ అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా హైవే నిర్మాణంలోనే రైతుల తోటలు, పొలాలకు వెళ్లేందుకు సర్వీస్ రోడ్లు, అవసరమైన రాకపోకల మార్గాలను ఏర్పాటు చేయాలని అన్నారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా స్పందించి తమ సమస్యను పరిశీలించి న్యాయం చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు తాము అడ్డంకం కాదని, అయితే రైతుల జీవనాధారాన్ని కాపాడే విధంగా నష్టపరిహారం, ప్రత్యామ్నాయ భూమి విషయంలో న్యాయం చేయాలని కోరారు. తమ భూములు, ఉపాధి విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నట్లు రైతులు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మునిసిపల్,జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఒక్క రూపాయికే నవతరం పార్టీ టిక్కెట్..

## జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ప్రకటన.

**బాపట్ల,చీరాల : సెప్టెంబర్ 19 ( ప్రజా వీక్షణం )**

బాపట్ల,చీరాలలో నవతరం పార్టీ మునిసిపల్ ఎన్నికల ప్రచారం శనివారం జరిగింది. నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం కార్యక్రమంలో పాల్గొన్నారు.బాపట్లలో జిల్లా అధ్యక్షులు షేక్ కరీం మునిసిపల్ ఆఫీస్,రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఒక్క రూపాయికే నవతరం పార్టీ టిక్కెట్ ఇస్తామని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పరిశీలించారు.చీరాల ఇంచార్జ్ దామర్ల ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో మునిసిపల్ ఆఫీస్,రైల్వే స్టేషన్ రోడ్డు,బస్టాండ్ కూడళ్ళలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రావు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.....స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఒక్క రూపాయి చెల్లించి బి ఫారం పొందే అవకాశం నవతరం పార్టీ మాత్రమే కల్పించిందని అన్నారు.ఇతర రాజకీయ పార్టీల్లో టిక్కెట్ రావాలంటే డబ్బు సంచులతో ఆ పార్టీల నేతల చుట్టూ తిరగాల్సిందే అన్నారు.ఆంధ్రప్రదేశ్ లో సామాన్యుడు పోటీ చేసి ప్రజా సేవ చేసే అవకాశం ఒక్క నవతరం పార్టీలో మాత్రమే ఉందన్నారు.మునిసిపల్ ఛైర్మన్, మేయర్,కార్పొరేటర్,కౌన్సిలర్ అభ్యర్థులు మాత్రమే కాకుండా జడ్పీటీసీ,ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు కూడా ఒక్క రూపాయి చెల్లించి పార్టీ టిక్కెట్ పొందొచ్చన్నారు. కార్యక్రమంలో బోరుగడ్డ జీవన్,కంచర్ల చెంచయ్య పాల్గొన్నారు.




# సోమవరం గ్రామంలో ఘనంగా 9వ జాతీయ పోషణ మాసం వేడుకలు!

**నందిగామ, సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం సోమవరం గ్రామంలో శుక్రవారం 9వ జాతీయ పోషణ మాసం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ లక్ష్మీ భార్గవి ఆదేశానుసారం సోమవరం – 2 అంగన్వాడి కేంద్రంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా “మన అంగన్వాడి – మన బాధ్యత” అనే నినాదంతో ప్రత్యేక ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంగన్వాడి విద్య అంటే ఆటపాటలతో కూడిన విద్య అని, 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు ప్రథమ్ సంస్థ ద్వారా రోజూ రిమోట్ లెర్నింగ్ మెసేజెస్‌ను అంగన్వాడి కార్యకర్తలకు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ డిజిటల్ వీడియోల ద్వారా పిల్లల్లో శారీరక, మానసిక, భాషా, సాంస్కృతిక మరియు మేధోపరమైన అభివృద్ధికి తగిన కార్యక్రమాలు చేయించడం వల్ల వారిలో సమగ్ర వికాసం సాధ్యపడుతుందని పేర్కొన్నారు.అలాగే, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే వేడివేడి భోజనం, ఉడికించిన గుడ్లు మరియు పాలను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా చిన్నారులు ఆరోగ్యకరమైన ఎదుగుదల సాధిస్తారని సూపర్వైజర్ తారాబి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఈ. జ్యోతి, సి.హెచ్. ధనలక్ష్మి, చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని మొక్కలు నాటుతూ వినూత్న నిరసన!

**కుక్కునూర్, సెప్టెంబర్ 19:(ప్రజా వీక్షణం)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు, ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుక్కునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆసుపత్రి ఆవరణలో డాక్టర్ హరిషిత రెడ్డి చేతుల మీదుగా మొక్కలు నాటి, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ఏలూరు జిల్లా అధ్యక్షులు సున్నం శ్రీరాములు దొర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన 30 రోజుల గడువు వచ్చే నెల 3వ తేదీతో పూర్తికానుందని, ఒకవేళ న్యాయం చేయని పక్షంలో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.అలాగే అసోసియేషన్ సభ్యురాలు కె. ముత్యాలమ్మ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగులకు మద్దతుగా వివిధ గ్రామాల ప్రజలు, ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి. నాగరాజు, ఎస్. రమేష్, ఎం. కన్నమ్మ, ఎన్. నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ జగదాంబ అమ్మవారి ఆలయ తొలగింపుపై ఉద్రిక్తత: విఘ్నేశ్వరస్వామికి భక్తుల వినతిపత్రం!

**జీలుగుమిల్లి సెప్టెంబర్ 19(ప్రజా వీక్షణం)**

జీలుగుమిల్లి గ్రామంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల కారణంగా ఎంతో కాలంగా భక్తుల నమ్మకానికి మరియు నిలువెత్తు భక్తికి ప్రతీకగా నిలిచిన శ్రీ జగదాంబ అమ్మవారి ఆలయాన్ని అధికారులు తొలగించాలని భావిస్తున్నారు. ఎందరో భక్తుల ఇలవేల్పు అయిన అమ్మవారి ఆలయాన్ని కూల్చివేయడం లేదా అక్కడి నుండి తొలగించడం స్థానిక గ్రామ ప్రజలు మరియు భక్తుల మనోభావాలను ఎంతో గాయపరుస్తోంది.ఈ నేపథ్యంలో విఘ్న నివారకుడైన ఓ శ్రీ విఘ్నేశ్వరస్వామిని ఆరాధ్య దైవంగా భావించి భక్తులు వినతిపత్రం సమర్పించారు. ఈ ఆలయ తొలగింపు ప్రక్రియ ఆగిపోయేలా, అమ్మవారి దేవాలయానికి ఎలాంటి హాని కలగకుండా రోడ్డు విస్తరణ పనులు ప్రత్యామ్నాయ మార్గంలో జరిగేలా అధికారులకు సద్బుద్ధి ప్రసాదించవలసిందిగా నిన్ను వేడుకుంటున్నాము అని వారు ప్రార్థించారు. మా గ్రామానికి మరియు గ్రామ దైవానికి ఎదురవుతున్న ఈ పెద్ద విఘ్నాన్ని తొలగించి, జగదాంబ అమ్మవారి ఆలయం ఇక్కడే యధాస్థానంలో సురక్షితంగా ఉండేలా అనుగ్రహించమని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో వేడుకుంటున్నారు.



# కళ్యాణ మండపాన్ని పరిశీలించిన దేవదాయ శాఖ డిప్యూటీ ఇంజనీర్

## ఓం ప్రకాష్..

**దేవరకద్ర సెప్టెంబర్ 19 ప్రజా వీక్షణం**

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్ప య స్వామిదే వస్థానం వద్ద శనివారం దేవాదాయ శాఖడిప్యూటీ ఇంజనీర్ ఓం ప్రకాష్, దేవదాయ ధర్మాదాయ శాఖ మరియు ఏఈ స్వామివారి దర్శించుకుని కళ్యాణ మండపమును నిర్మాణం గురించి పర్యా యవేక్షించారు. మరియు షాపింగ్ కాంప్లెక్స్ దగ్గర అదనపు గదులకు నిర్మాణము గురించి కేటాయింపు పర్యవేక్షి ంచారు. ఆయన వెంట ఆలయ కార్య నిర్వహణ అధికారి మరియు మున్సిపల్ చైర్పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, మాజీ దేవాలయ చైర్మన్ నరసింహా రెడ్డి, వారి వెంట ఉండి వారికి పూర్తిగా వివరిం చారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పాల్గొన్నారు.







# విద్యార్థులకు డ్రెస్సులు పంపిణీ..

**దేవరకద్ర సెప్టెంబర్ 19 ప్రజా విక్షణం**

దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని 10 వ వార్డు (బల్సుపల్లి) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూలు విద్యార్థులకు స్కూల్ డ్రెస్ లు అందజేసిన 10వ వర్డ్ కౌన్సిలర్ అరుణ చంద్రమౌళి, విద్యార్థులకు డ్రెస్సులు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన డ్రెస్ లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు విజయకుమార్ సార్,ఉపాధ్యాయులు స్రవంతి,,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# "ప్రజా సమస్యలపై 'ప్రజా వీక్షణం' పోరాటం ఫలితంగానే తమ ఊరిలో చీకట్లు తొలగిపోయి మళ్లీ వెలుగులు వచ్చాయి"....



హర్షం వ్యక్తం చేస్తున్న గిరిజనులు



## 'ప్రజా వీక్షణం' కథన ప్రభంజనం: పేరంటాలపల్లిలో వెలిగిన సోలార్ దీపాలు.. శాశ్వతంగా వీడిన గిరిజన గ్రామం చీకట్లు!

### ప్రజా వీక్షణం పత్రిక చొరవతో కదిలిన యంత్రాంగం.. యుద్ధప్రాతిపదికన సోలార్ మరమ్మత్తులు పూర్తి

వేలేరుపాడు, సెప్టెంబర్19(ప్రజా వీక్షణం)

సమస్య ఏదైనా, ప్రజల గొంతుకై నిలిచి గళమెత్తితే వ్యవస్థలో ఎంతటి మార్పు వస్తుందనడానికి ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం పేరంటాలపల్లి గిరిజన గ్రామం మరోసారి సజీవ సాక్ష్యంగా నిలిచింది. సోలార్ వీధి దీపాలు పనిచేయక, కనీస విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో మగ్గుతున్న గిరిజనుల దయనీయ పరిస్థితిని 'ప్రజా వీక్షణం' దినపత్రిక ఇటీవల వెలుగులోకి తెచ్చింది. ఈ కథనం సంచలనం సృష్టించడంతో పాటు అధికారుల్లో తీవ్ర కదలికను తెచ్చింది. ఫలితంగా అధికారులు వెంటనే స్పందించి, గ్రామంలో నిలిచిపోయిన సోలార్ దీపాలను తిరిగి వెలిగించి గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపారు. కథన నేపథ్యం: గిరిజనుల నరకయాతన గత నెలలో పేరంటాలపల్లి గ్రామంలో ప్రభుత్వ పక్షాన గిరిజనుల సౌకర్యార్థం సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేశారు. అయితే, ఆ ఏర్పాట్లు జరిగి కనీసం మూడు నాలుగు రోజులు కూడా గడవకముందే సోలార్ లైట్లు వెలగక గ్రామం మొత్తం మళ్లీ అంధకారంలోకి వెళ్లిపోయింది. ప్రాణ భయంతో రాత్రులు : రాత్రి వేళల్లో దారుణమైన చీకటి అలుముకోవడంతో గ్రామంలో విష సర్పాలు, ప్రమాదకరమైన కీటకాలు, పురుగులు ఇళ్లలోకి, వీట్లలోకి సంచరించేవి. దీంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని గిరిజనులు బిక్కుబిక్కుమంటూ రాత్రులు గడపాల్సి వచ్చేది. బైట ప్రపంచానికి దూరంగా: రవాణా సౌకర్యాలు సరిగా లేక, పడవలే దిక్కైన ఈ మారుమూల గ్రామంలో, కనీసం కరెంట్ లేకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని గ్రామస్తులు అప్పట్లో వాపోయారు. 'ప్రజా వీక్షణం' ఎంట్రీతో మారిన తలరాత గ్రామస్తుల ఈ దీనస్థితిని 'ప్రజా వీక్షణం' పత్రిక అత్యంత బాధ్యతాయుతంగా ప్రచురించింది. ఈ కథనం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో వారు వెంటనే స్పందించారు. ప్రత్యేక బృందాల గుర్తింపు : 'ప్రజా వీక్షణం' కథనాన్ని సీరియస్‌గా తీసుకున్న జిల్లా అధికారులు, వెంటనే సంబంధిత విద్యుత్/సోలార్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను, సాంకేతిక నిపుణులను హుటాహుటిన పేరంటాలపల్లికి పంపించారు. స్విచ్ ఆన్ చేయడంతో వెలుగులు: గ్రామానికి చేరుకున్న టెక్నికల్ నిపుణులు సోలార్ వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించారు. సోలార్ సిస్టమ్‌లో (మెయిన్ కంట్రోల్) స్విచ్ ఆన్ స్థితిలో లేకపోవడం వలనే లైట్లు వెలగడం లేదని వారు గుర్తించారు. వెంటనే ఆ స్విచ్‌ను ఆన్ చేయడంతో క్షణాల వ్యవధిలో సోలార్ లైట్లు దేదీప్యమానంగా వెలిగాయి. వెలిగిన దీపాలు.. హర్షం వ్యక్తం చేస్తున్న గిరిజనులు అధికారుల సత్వర చర్యలతో పేరంటాలపల్లి వీధులన్నీ విద్యుత్ కాంతులతో కళకళలాడుతుండటంతో గిరిజనుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. భయాలు దూరం: రాత్రి వేళల్లో పాములు, పురుగుల భయం పూర్తిగా తొలగిపోయిందని, ఇప్పుడు ప్రశాంతంగా ఇళ్ల బయట తిరగగలుగుతున్నామని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు: తమ కష్టాలను అక్షర రూపంలో ప్రభుత్వానికి చేరవేసి, సమస్య పరిష్కారానికి అండగా నిలిచిన 'ప్రజా వీక్షణం' పత్రిక యాజమాన్యానికి, ప్రత్యేక ప్రతినిధులకు గిరిజన పెద్దలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సకాలంలో స్పందించి తమ ఊరికి వెలుగులు తెచ్చిన ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. "ప్రజా సమస్యలపై 'ప్రజా వీక్షణం' పోరాటం ఫలితంగానే మా ఊరిలో చీకట్లు తొలగిపోయి మళ్లీ వెలుగులు వచ్చాయి. మా సమస్య పరిష్కారమైన తీరు చూసి మాకు ఎంతో ధైర్యం వచ్చింది" అని పేరంటాలపల్లి గ్రామ ప్రజలు సంతోషంగా కొనియాడుతున్నారు.

# అశ్వారావుపేట గిరిజన సమస్యలపై ప్రభుత్వ స్పందన కోరిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వారావుపేట సెప్టెంబర్ 19:(ప్రజా వీక్షణం)

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్ల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని హైదరాబాద్‌లోని వారి చాంబర్‌లో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఏజెన్సీ విద్యార్థి సంఘాల ప్రతినిధులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గానికి సంబంధించిన పలు గిరిజన విద్యా, ఉద్యోగ మరియు సంక్షేమ సమస్యలను వినతిపత్రం రూపంలో సమర్పించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా ములకలపల్లి మండలంలోని గిరిజన బాలికల ఉన్నత విద్య కొరకు నూతనంగా ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన యువతకు దక్కాల్సిన 75% శాతం జీవోను పునరుద్ధరించి/సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. అలాగే రాబోయే నూతన పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత కల్పించి న్యాయం చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఈ వినతులపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి మరియు విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం తరపున తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



# దేవాలయంలో గణపతికి పూజలు..

దేవరకద్ర సెప్టెంబర్ 19 ప్రజావీక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహాగణపతికి ఆర్యవైశ్యసంఘం మహిళలు యువకులు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు 6వ రోజు అయిన శనివారం నిర్వహించారు. అర్చకులు హరి శంకర శర్మ మహాగణపతికి అభిషేకాలను నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు వారి వారి దంపతులు పాల్గొన్నారు.



# మంచి నీటి ట్యాంక్ పక్కనే చెత్త కుప్పలు.. కన్నాపురం వాసుల ఆరోగ్యంతో చెలగాటం!





## తాగునీటి ట్యాంక్ వద్దే చెత్తాచెదారం.. రోగాల భయంతో వణికిపోతున్న కన్నాపురం ప్రజలు!

### 'స్వచ్ఛ' నినాదానికి తూట్లు.. తాగునీటి ట్యాంక్ చుట్టూ ముసిరిన దుర్వాసన, చెత్త దిబ్బలు!

కన్నాపురం సెప్టెంబర్ 19(ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామపంచాయతీ పరిధిలో అధికారుల నిర్లక్ష్యం తారస్థాయికి చేరింది. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన తాగునీటి ట్యాంక్ పరిసరాలే ఇపుడు చెత్త కుప్పలుగా మారుతున్నాయి. గ్రామానికి తాగునీరు అందించే ప్రధాన వాటర్ ట్యాంక్ పక్కనే పంచాయతీ సిబ్బంది చెత్తాచెదారాన్ని కుప్పలు కుప్పలుగా పారబోస్తుండడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

#### కలుషితమయ్యే ప్రమాదంలో తాగునీరు..

గ్రామంలో సేకరించిన చెత్తను ఎక్కడో దూరంగా ఉన్న డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉండగా, సిబ్బంది బద్ధకంతో ఏకంగా మంచి నీటి ట్యాంక్ పక్కనే డంప్ చేస్తున్నారు. దీంతో చెత్త కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన వస్తోంది. ఈగలు, దోమలు విపరీతంగా పెరిగి పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. వర్షం వస్తే ఆ చెత్త నీరు వాటర్ ట్యాంక్ చుట్టూ చేరి, తాగునీరు కలుషితమై ప్రజలు ప్రాణాల మీదకు తెచ్చుకునే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

#### అధికారులకు పట్టని ప్రజా సమస్యలు..

ఒకవైపు ప్రభుత్వం పారిశుద్ధ్యంపై కోట్లు ఖర్చు చేస్తుంటే, క్షేత్రస్థాయిలో పంచాయతీ అధికారుల తీరు మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. మంచి నీరు పట్టుకోవడానికి ట్యాంక్ వద్దకు వెళ్లాలంటేనే ప్రజలు భయపడాల్సిన దుస్థితి నెలకొంది. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు అధికారులకు విన్నవించినా ఎవరికీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.

#### ఉన్నతాధికారులు స్పందించాలి ..

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, పంచాయతీరాజ్ అధికారులు స్పందించి.. తాగునీటి ట్యాంక్ పక్కన ఉన్న చెత్త కుప్పలను వెంటనే తొలగించాలని, ఆ ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించి శుభ్రం చేయించాలని కన్నాపురం గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఉప్పుటూరులో 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర'

## పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం - డాక్టర్ దాసరి చంద్రశేఖర్

పర్చూరు : సెప్టెంబర్ 19 ( ప్రజా వీక్షణం )

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా పర్చూరు మండలం ఉప్పుటూరు గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం ఉదయం విస్తృత అవగాహన కార్యక్రమం జరిగింది. గ్రామాన్ని పరిశుభ్రంగా,రోగాల బారిన పడకుండా ఆదర్శవంతమైన గ్రామంగా (స్వచ్ఛ ఉప్పుటూరు – స్వర్ణ ఉప్పుటూరు) తీర్చిదిద్దడమే లక్ష్యంగా గ్రామస్తులకు పలు మార్గదర్శకాలను వివరించారు. ఈ సందర్భంగా ఉప్పుటూరి ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత లోపిస్తే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి స్వచ్ఛమైన గ్రామావిష్కరణలో పంచాయతీ వారికి సహకరించాలని, ముఖ్యంగా ఇళ్లలో ఉత్పత్తి అయ్యే తడి చెత్త, పొడి చెత్తను విడివిడిగా భద్రపరిచి, పంచాయతీ పారిశుధ్య కార్మికులకు మాత్రమే అందజేయాలేగాని; రోడ్లపై, ఖాళీ స్థలాల్లో వేయరాదని, అలాగే ఇళ్ల పరిసరాలు, డాబాలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పూలకుండీల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసి, దోమల అభివృద్ధిని నియంత్రించాలని, ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులు, కవర్ల వాడకాన్ని పూర్తిగా నిలిపివేసి, బట్ట సంచులను అలవాటు చేసుకోవాలనీ, కాచి చల్లార్చిన నీటిని తాగాలని, అలాగే ఆ తాగునీటి పాత్రలపై మూతలు ఉంచాలనీ, భోజనానికి ముందు, బహిర్భూమికి వెళ్లి వచ్చిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలనీ, బహిరంగ మల, మూత్ర విసర్జనను పూర్తిగా మానేయాలని, అప్పుడు మాత్రమే మనం మన ఉప్పుటూరుని ఒక ఆదర్శవంతమైన స్వచ్ఛ గ్రామంగా మార్చగలమని చెప్పి, అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నీలం వెంకట రామకృష్ణ మరియు పంచాయితీ సిబ్బంది రామారావు,వెంకటేష్, పోతురాజు,రత్న కుమారి, పద్మావతి,సత్య,స్వచ్ఛంద సేవకురాలు కే నాగరాజా, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ ఒడిలో చేరిన గణపతి..

దేవరకద్ర సెప్టెంబర్ 19 ప్రజా వీక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక అనుష హై స్కూల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన గణపతి శనివారము గణేష్ నిమజ్జనం సందర్భంగా కోయిల్ సాగర్ ప్రాజెక్టులో గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. గత ఐదు రోజులపాటు గణపతికి ప్రత్యేకంగా పూజలు కార్యక్రమం నిర్వహించారు శనివారం విద్యార్థులు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆటపాటలతో గణపతిని ఊరేగింపుగా కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్దకు తీసుకొని వచ్చారు. అక్కడ గణపతికి ప్రత్యేక పూజలు చేసి గణపయ్య నీకు ఇక సెలవు అంటూ ప్రాజెక్టులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మణెమ్మ తిప్పారెడ్డి, విశ్వ ప్రభ, కల్పన, సరస్వతి, బిందు,సింధు, శశికళ, మంజుల, షాహిన్ , లలిత, మహేశ్వరి, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.





## భూసేకరణలో అక్రమాలకు తావులేదు.. గిరిజన రైతులకు అన్యాయం జరిగితే సహించను!

---పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టీకరణ

"రైతులకు, గిరిజనులకు అన్యాయం జరగకుండా చూడటం నా బాధ్యత. ప్రజల హక్కుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు."

--- చిర్రి బాలరాజు, పోలవరం ఎమ్మెల్యేలిలి

**పోలవరం, సెప్టెంబర్ 19:(ప్రజా వీక్షణం)**

పోలవరం నియోజకవర్గంలో భూసేకరణ మరియు ఆర్అండ్ఆర్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరగాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి గిరిజన రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హెచ్చరించారు. శనివారం నాడు పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ భూసేకరణ అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. అవినీతికి తావులేదు : భూసేకరణ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతికి, అక్రమాలకు తావివ్వబోమని, భూములు కోల్పోతున్న ప్రతి ఒక్కరికీ చట్టపరమైన పరిహారం అందేలా చూస్తామని స్పష్టం చేశారు. గిరిజన చట్టాల పరిరక్షణ: 1/70 మరియు పేసా చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, గిరిజనుల సాగు భూములను అన్యాయంగా ఇతరుల పేర్లపైకి మర్చే దళారులు, మధ్యవర్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దళారుల హెచ్చరిక : ఎమ్మెల్యే పేరు చెప్పి భూసేకరణ వ్యవహారాల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై ఆధారాలతో సహా విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గత అక్రమాలపై విచారణ : గతంలో భూసేకరణలో జరిగిన అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారం : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు, ఆర్అండ్ఆర్, భూసేకరణ అంశాలను ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.




## విశాఖ తీరంలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' మహోద్యమం: ప్లాస్టిక్ రహిత సముద్రమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సంచలన అడుగులు!

పెదజాలరిపేటలో ఓషన్ ప్లాస్టిక్ రికవరీ సెంటర్ ప్రారంభం... మత్స్యకారులు, స్కూబా డైవర్లతో ఆత్మీయ ముఖాముఖి... మురి మిక్చర్ అమ్మే ఒంటరి మహిళకు తక్షణ పించన్ మంజూరుతో మానవత్వం చాటుకున్న వైనం.

**విశాఖపట్నం సెప్టెంబర్ 19(ప్రజా వీక్షణం)**

విశాఖపట్నంలోని ప్రసిద్ధ ఆర్కే బీచ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' మహా కార్యక్రమం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. రాష్ట్రంలో పరిశుభ్రతను ఒక ఉద్యమంలా మలచాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్న ఈ తరుణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా విశాఖ తీరానికి విచ్చేసి పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అనేక కీలక కార్యకలాపాలలో భాగస్వామ్యమయ్యారు. ఈ పర్యటనలో ఆయన తీసుకున్న నిర్ణయాలు, చేసిన ఆకస్మిక ప్రకటనలు స్థానికంగా విశేష స్పందనను రాబట్టాయి. సముద్ర తీరాలను, జలాలను ప్లాస్టిక్ భూతం నుండి రక్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగానే విశాఖలోని పెదజాలరిపేటలో సముద్రపు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి రీసైకిల్ చేసేందుకు వీలుగా ఏర్పాటు చేసిన 'ఓషన్ ప్లాస్టిక్ రికవరీ సెంటర్' పైలట్ ప్రాజెక్ట్‌ను సీఎం చంద్రబాబు వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించారు. సముద్ర కాలుష్యాన్ని అరికట్టడంలో, ప్లాస్టిక్ వ్యర్థాల నివారణలో ఈ కేంద్రం ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సముద్రంలో కలవాల్సిన సహజ వాతావరణం ప్లాస్టిక్ వల్ల దెబ్బతింటోందని, దీనిని అడ్డుకోవడానికి సాంకేతికతను, స్థానిక శ్రమను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మహా కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు సముద్ర తీరంలో శ్రమదానం చేస్తున్న వారితో, క్షేత్రస్థాయిలో కష్టపడుతున్న కార్మికులతో మమేకమయ్యారు. సముద్ర గర్భంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ చెత్తను ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బయటకు తీస్తున్న సాహసోపేతమైన స్కూబా డైవర్లతో, తీరాన్ని నిత్యం శుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులతో, అలాగే వలల్లో చిక్కుకున్న వ్యర్థాలను ఒడ్డుకు చేరుస్తున్న మత్స్యకారులతో ఆయన ముచ్చటించారు. వారి కష్టనష్టాలను ఆరా తీసి, సమాజం కోసం వారు చేస్తున్న సేవలను కొనియాడుతూ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా, ఈ కార్యక్రమంలో ఒక హృదయ విదారక దృశ్యం, అందుకు సంబంధించిన మానవీయ స్పందన అందరినీ ఆకట్టుకుంది. ఆర్కే బీచ్ ప్రాంతంలో ఎండనక, వాననక కష్టపడుతూ మురి మిక్చర్ అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న ఒక ఒంటరి మహిళ దీనస్థితిని ముఖ్యమంత్రి గమనించారు. వెంటనే చలించిపోయిన ఆయన, ఆమెకు తక్షణమే ప్రభుత్వ పింఛన్ మంజూరు చేయాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. కష్టాల్లో ఉన్న సాధారణ ప్రజలకు అండగా నిలవడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఈ ఘటన మరోసారి నిరూపించింది. చివరగా, ప్లాస్టిక్ వాడకం వల్ల సముద్ర జీవరాశి తీవ్రంగా నష్టపోతోందని, ఇది పరోక్షంగా మానవాళి ఆరోగ్యానికి కూడా పెను ముప్పుగా మారుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. సముద్రాలను, పర్యావరణాన్ని కాపాడుకోవడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్క పౌరుడి సామాజిక బాధ్యతని గుర్తుచేశారు. విశాఖ తీరాలను దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన, సుందరమైన పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, భారీ సంఖ్యలో విద్యార్థులు మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోండి.. మండల సమావేశంలో సర్పంచుల ఆందోళన..






## దేవరకద్ర మండల సర్వసభ్య సమావేశం

**దేవరకద్ర సెప్టెంబర్ 19 ప్రజావీక్షణం**

దేవరకద్ర మండలంలో బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు తగు చర్యలు తీసుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచులు మండల సమయంలో కోరారు. శనివారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరంలో వివిధ గ్రామ సర్పంచ్ లు అందరూ కూడా మాట్లాడుతూ గ్రామంలో తెల్లవారుజాము నుండే గ్రామాలలో బెల్టుషాపులలో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని సర్పంచ్ ల ఆందోళన, వ్యక్తం చేశారు. బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటా మని ఎక్సైజ్ ఎస్సై వెంకటేశ్వర్లు వివరణ ఇచ్చారు. సెప్టెంబర్ 19,ప్రతి 45 రోజుల ఒకసారి మండల స్థాయిలో సర్పంచులు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశా లు జారీ చేశాయి. ఆయా గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర అంశాలపై సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచ డంతో పాటు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సర్పంచులు కోరారు. గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న సమస్యలను అధికారులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సమావేశ ంలో విజ్ఞప్తి చేశారు. బెల్ట్ షాపులపై సర్పంచ్ ల ఆందోళన.. ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా గ్రామాలలో బెల్ట్ షాపులు ఉదయం 5 గంటల నుంచే ప్రారంభమై అర్ధరాత్రి వరకు కొనసాగు తున్నాయని సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బెల్ట్ షాపుల కారణ ంగా గ్రామాల్లో యువత మద్యానికి బానిసవుతున్నారని పేర్కొన్నారు. బెల్ట్ షాపులను అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సర్పంచులు అధి కారులను కోరారు. బెల్ట్ షాపులు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్సై వెంకటేశ్వర్లు వివరణ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి బాలమణి, ఉప తాహసిల్దార్ దీపిక, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# చీకటి వలయంలో టి. నర్సాపురం మండలం.. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలతో మరింత ఇబ్బందులు!

కరెంట్ కోతలు, ప్రకృతి వైపరీత్యాలతో అల్లాడుతున్న పల్లెలు

ఏలూరు జిల్లాలో దారుణంగా మారిన విద్యుత్ సరఫరా తీరు

అధికారుల నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తంచేస్తున్న ప్రజలు

సమస్య పరిష్కారం కాకపోతే నేరుగా ఆందోళన బాట పడతామని హెచ్చరిక

**టి. నరసాపురం, సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లాలోని టి. నర్సాపురం మండలంలో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా గాడితప్పింది. ఒకవైపు పగలు భానుడి భగభగలు, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతుంటే.. మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు అమలు చేస్తున్న అనధికారిక కోతలు ప్రజల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. దీనికితోడు ప్రస్తుతం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తుండటంతో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. వర్షం పడగానే విద్యుత్ సరఫరా నిలిచిపోవడం ఇక్కడ సాధారణమైపోయింది. పగటి పూట అంతా కష్టపడి ఇళ్లకు చేరే శ్రామికులు, రాత్రి వేళ కనీసం ప్రశాంతంగా నిద్రపోదామంటే కరెంట్ లేక నరకం అనుభవిస్తున్నారు.

**గాల్లో కలిసిపోతున్న పసికందుల ప్రాణాలు..**

మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళ వచ్చిందంటే చాలు విద్యుత్ సరఫరా ఎప్పుడు నిలిచిపోతుందో ఎవరికీ అంతుచిక్కడం లేదు. ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు పడుతున్న సమయంలోనూ, వర్షం తగ్గిన తర్వాత కూడా గంటల తరబడి ఇళ్లన్నీ చిమ్మచీకట్లోకి వెళ్లిపోతున్నాయి. విపరీతమైన ఉక్కపోత అలాగే దోమల బెడద తాళలేక పసికందులు, పాలు తాగే చంటిబిడ్డలు రాత్రంతా కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పసి ప్రాణాలు అల్లాడిపోతుంటే ఏం చేయాలో తోచని స్థితిలో తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. ఇక కనీసం గాలి ఆడక, ఆయాసంతో బాధపడుతున్న వృద్ధు లు, దీర్ఘకాలిక రోగులు కంటి మీద కునుకులేకుండా రాత్రంతా జాగారం చేయాల్సి వస్తోంది.

**మాయ మాటలతో కాలయాపన చేస్తున్న అధికారులు**

కరెంట్ కోతల సమస్యపై బాధితులు అధికారులను సంప్రదిస్తే వారి నుంచి సరైన సమాధానం కరువైంది. ఎక్కడ చూసినా లైన్లు ట్రిప్ అవుతున్నాయని, ట్రాన్స్‌ఫార్మర్ల ఓవర్‌లోడ్ అని, మరమ్మతులు జరుగుతున్నాయని చెప్పి కాలం వెళ్లదీస్తున్నారే తప్ప సమస్యకు మూల కారణాన్ని సరిదిద్దే ప్రయత్నం చేయడం లేదు. ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా గంటల తరబడి విద్యుత్ నిలిపివేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**స్పందించకపోతే సబ్ స్టేషన్ల ముట్టడి తప్పదు!**

"అధికారుల పట్టింపులేని ధోరణి కారణంగానే మా ప్రాంతం అంధకారంలో మగ్గుతోంది. వర్షాకాలంలో ఉరుములు, మెరు పులతో కూడిన వర్షాలు పడినప్పుడల్లా కరెంట్ తీసేయడంతో నానా ఇబ్బం దులు పడుతున్నాం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని టి. నర్సాపురం మండలంలో నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందేలా చూడాలి. లేనిపక్షంలో ప్రజలందరం ఐక్యంగా రోడ్డెక్కి సబ్ స్టేషన్లను ముట్టడిస్తాం" అని గ్రామస్తులు, రైతులు స్పష్టం చేశారు.



# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలి

-- స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రభుత్వ పథకాలు మరింత సులభతరం

-- దర్గా కరుణాకర్, ప్రకాశ్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**బాలానగర్ : సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం)**



అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రకాశ్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దర్గా కరుణాకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రకాశ్‌నగర్‌లోని 905వ రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దర్గా కరుణాకర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు రేషన్ సరుకులతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలను మరింత సులభంగా, పారదర్శకంగా అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు పొందని కుటుంబాలను గుర్తించి, వారికి కూడా కార్డులు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా సంబంధిత అధికారులు, రేషన్ డీలర్లు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, వాటి వినియోగం, ప్రయోజనాలపై వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు పర్వేజ్, కాంగ్రెస్ యువ నాయకులు రాఘవ, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోస్ ప్రాజెక్టుపై ముందడుగు..






## రైతులతో నెగోషియే షన్ కమిటీ సమావేశం..

## ఎకరాకు రూ.20 లక్షల పరిహారం..

## దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి..

**దేవరకద్ర సెప్టెంబర్ 19 ప్రజా విక్షణం**

నియోజకవర్గంలో ప్రతిష్టాత్మక బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియలో మరో ముందడుగు పడింది. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, ఇతర సంబంధిత అధికారులు, బసాయిపల్లి, చౌదర్పల్లి, జీనుగురాల గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులతో శనివారం నెగోషియేషన్ కమిటీ సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కోసం భూములు ఇవ్వనున్న రైతులతో ఎమ్మెల్యే జియంఆర్ కులంకషంగా చర్చించారు, రైతుల సమస్యలు, భూసేకరణకు సంబంధించిన అంశాలను తెలుసుకుని, వారికి న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇస్తూ, భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.20 లక్షల పరిహారం అందించేలా నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కొడంగల్ ఇస్తున్నట్లుగా అధిక పరిహారం ఇవ్వాలని ముఖ్యమంత్రి గారిని కోరానని, దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అత్యధికంగా 20 లక్షల రూపాయల పరిహారం అందించేందుకు అంగీకరించారని ఎమ్మెల్యే జియంఆర్ తెలిపారు. ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చే రైతులకు ప్రభుత్వం తరుపున అన్ని విధాలా అండగా ఉంటారని స్పష్టం చేశారు. బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు దేశంలోని పలు రాష్ట్రాలు పోటీ పడిన విషయాన్ని ఎమ్మెల్యే జియంఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. బ్రహ్మోస్ బృందం ఈ ప్రాంతంలో స్థల పరిశీలన చేసిన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాటు కేరళతో మరియు మరికొన్ని రాష్ట్రాలు కూడా బ్రహ్మోస్ ప్రాజెక్టు కోసం తీవ్ర ప్రయత్నాలు చేశాయని తెలిపారు. అదేవిధంగా తెలంగాణలోని ఇతర నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు సైతం ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును తమ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ, పాలమూరు ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రత్యేక చొరవతో పాటు దేవరకద్ర ప్రాంతంలోని అనుకూల పరిస్థితులు మరియు రాష్ట్ర ప్రభుత్వం--కేంద్ర రక్షణ శాఖతో నిరంతర సంప్రదింపుల ఫలితంగా ఈ ప్రాజెక్టు మన ప్రాంతానికి వచ్చిందని ఎమ్మెల్యే జియంఆర్ వివరించారు. వీటితో పాటు ఇటీవల ఈనాడులో ప్రచురితమైన కథనాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటైతే దేవరకద్రతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. బ్రహ్మోస్ యూనిట్‌తో పాటు వాటి అనుబంధ పరిశ్రమలు ఏర్పాటయ్యే అవకాశం ఉందని తద్వారా నియోజకవర్గ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, ఇంజినీరింగ్, ఐటీ, పరిశోధన తదితర రంగాలతో పాటు రవాణా, హోటళ్లు తో పాటు మన ప్రాంతం కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా పెద్ద రక్షణ పరిశ్రమ రావడం వల్ల రహదారులు అభివృద్ధి చెందానున్నాయని తెలిపారు. బ్రహ్మోస్ వంటి జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక ప్రాజెక్టు దేవరకద్ర ప్రాంతానికి రావడం ఒక గొప్ప అవకాశం అన్నారు. బ్రహ్మోస్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చితే దేవరకద్ర ప్రాంతం రక్షణ పరిశ్రమకు కీలక కేంద్రంగా ఎదగడంతో పాటు యువతకు ఉద్యోగాలు, స్థానికులకు ఉపాధి, వ్యాపార రంగానికి కొత్త అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, ఆర్డీవో నవీన్, రెవెన్యూ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి, ఎమ్మెల్యే చే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు..

**దేవరకద్ర సెప్టెంబర్ 19 ప్రజా విక్షణం**



దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని వివిధ గ్రామాలలో రహదారుల నిర్మాణ కోసమై ఆదివారం రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి, శనివారం ఒక ప్రకటనలోతెలిపారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొంటారు. అని ఆయన చెప్పారు. ఉదయం 10.00: దేవరకద్ర పురపాలక సంఘం మీనుగోని పల్లి గ్రామం వద్ద. దేవరకద్ర నియోజకవర్గంలో హెచ్ఏఎం రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అని ఆయన తెలిపారు. మొత్తం : 158.36 కోట్లు ఉదయం 11.00:కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామంలో. ఫర్దీపూర్ (వి ) ఁ ముచ్చింతల్ (వి ) మధ్య ఒకచెట్టు వాగు మీదుగా హెలబ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అని ఆయన చెప్పారు. మొత్తం : 40.00 కోట్లు. మధ్యాహ్నం 12.00 కురుమూర్తి ఆలయ ఘాట్‌రోడ్డు పనుల పరిశీలన కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 మదనాపూర్ (వి ) ఁ ఆత్మకూర్ మధ్య ఒకచెట్టు వాగుపై హెలబ్ ప్రారంభం కార్యక్రమంలో పాల్గొంటారు అని ఆయన తెలిపారు. మొత్తం : 6.00 కోట్లు, కావున కౌకుంట్ల మండలంలోని, అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, మరియు గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ అధ్యక్షులు, వార్డు మెంబర్లు ,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, ఐ ఎన్ టి యు సి , సేవదళ్, అందరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

# ఎండిపోతున్న జూరాల ఆయకట్టు పంటలను తక్షణమే ఆదుకోవాలి...

### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫోన్ లో ఎంపీ డీకే అరుణ విజ్ఞప్తి...

**దేవరకద్ర సెప్టెంబర్ 19 ప్రజా విక్షణం**




జూరాల ప్రాజెక్టు పరిధిలోని గద్వాల, ఆత్మకూరులో సాగునీరు అందక ఎండిపోతున్న పంటలను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నీటిని విడుదల చేయాలని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై ఎంపీ డీకే అరుణ శనివారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్ లో మాట్లాడి, క్షేత్రస్థాయిలో రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్రమైన పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, జూరాల ఆయకట్టు కింద సాగు చేసిన పంటలకు నీరు అందక ఎండిపోతుండటంతో గద్వాల, ఆత్మకూరు ప్రాంతాల్లోని రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని గుర్తు చేశారు. రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు, నిరసనలతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారనిఆమె తెలిపారు. రాబోయే మూడు రోజులలోగా జూరాల ప్రాజెక్టు నుండి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతుల పంటలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత భవిష్యత్తులో అధికారులు నీటిని విడుదల చేసినా ఎలాంటి ప్రయోజనం ఉండదని, అది కేవలం బూడిదలో పోసిన పన్నీరు అవుతుందనిఆమె స్పష్టం చేశారు. రైతులు చెమటోడ్చి పండించిన పంటలు కళ్ల ముందే ఎండిపోతుంటే అన్నదాతలు కన్నీరు పెడుతున్నారని, ప్రభుత్వం స్పందించి జూరాల దిగువన సాగుభూములకు వెంటనే నీటిని విడుదల చేయాలనిఆమె అన్నారు. మానవీయ కోణంలో ఆలోచించి రైతాంగం ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని ఎండిపోతున్న పంటలకు తక్షణమే నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రిని కోరారు. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ విజ్ఞప్తి పై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి, అధికారులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అక్టోబర్ 2న జర్నలిస్టుల కోర్కెల దినం జయప్రదం చేయాలి

## ఐ.జే.యూ. సెక్రెటరీ జనరల్ సోమసుందర్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం)**



అక్టోబర్ 2న జర్నలిస్టుల కోర్కెల దినం జయప్రదం చేయాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐ.జే.యు.) సెక్రటరీ జనరల్ డి.సోమసుందర్ పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సమావేశాన్ని స్థానిక సిపాయిపేటలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మైలవరపు రవి కిరణ్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముఖ్య అతిధి డి. సోమసుందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాన్ని వెంటనే పునరుద్ధరించాలని, జర్నలిస్టుల భద్రతకోసం కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక చట్టాన్ని చేయాలని, దేశంలో మీడియా స్థితిగతులను అధ్యయనం చేయడానికి మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ గాంధీజీ జయంతి రోజున జాతీయ స్థాయిలో కోర్కెల దినం పాటించాలని ఐ.జే.యు. పిలుపునిచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్నిపునరుద్ధరించాలని, ఉద్యోగ విరమణ చేసిన సీనియర్ పాత్రికేయులకు పింఛను ఇవ్వాలని కోరుతున్నామని సోమసుందర్ తెలిపారు. రాష్ట్రంలో నాలుగున్నర దశాబ్దాలుగా తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ ఎంతో గుర్తింపు, గౌరవాన్ని పొందిందని, నూతన కార్యవర్గం క్లబ్ ప్రతిష్టను పెంపొందించేలా నడుచుకోవాలని సూచించారు. ఎ.పి.యు.డబ్ల్యు.జే. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి మురళీకృష్ణ మాట్లాడుతూ సభ్యుల సంక్షేమం, హక్కుల కోసం నూతన కార్యవర్గం కృషి చేయాలని , కార్యక్రమాల్లో సభ్యులందరినీ కలుపుకుని వెళ్లాలని కోరారు. జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ కు ఎంతో ఘన చరిత్ర ఉందని, రాష్ట్ర, జాతీయ పిలుపులను అమలు చేయడంలో ముందుండాలని సూచించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మైలవరపు రవి కిరణ్ మాట్లాడుతూ తమ కార్యవర్గంపై సభ్యులు ఉంచిన నమ్మకానికి అనుగుణంగా తాము పనిచేస్తామని, క్లబ్ గౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల నిర్వహించిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో గెలుపొందిన కార్యవర్గ సభ్యులకు ఎన్నికల అధికారి ఏవి రామరాజు జారీ చేసిన ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను నాయకులు అందజేశారు. గత సంవత్సరం ప్రెస్ క్లబ్ నిర్వహించిన కార్యక్రమాలకు చెందిన జమా ఖర్చులను ప్రవేశపెట్టగా సమావేశం ఆమోదించింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొడమంచిలి ఆశీర్వాదరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద్దొజు మురళీ కృష్ణ, కోశాధికారి కాసాని వెంకటరత్నం, సీనియర్ పాత్రికేయులు షేక్ ఖాదర్ మొహిద్దీన్, యద్దనపూడి సుబ్బారావు, చిక్కాల రామకృష్ణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సురగాల రాంబాబు, శీలి రాజు, డోలా కళ్యాణ్, సహాయ కార్యదర్శులు చిట్రోజు కృష్ణ , కాళ్ళ సంతోష్, మాడెం సతీష్, అడ్డగర్ల చిన్న, కార్యవర్గ సభ్యులు కళింగ లక్ష్మణరావు, నేరెళ్ల ఎల్లారావు, చినిమిల్లి నాగ ప్రసాద్, నల్లగచ్చు రాఘవేంద్రరావు, ఎం కమల్ కుమార్, సభ్యులు రొక్కాల నాగ బుజ్జి, టి. నాగేశ్వరరావు , సింగులూరి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా నందిగామ సొసైటీలో మొక్కలు నాటిన కొట్టె హరికృష్ణ

**నందిగామ సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం )**

ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా నందిగామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవరణలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు సొసైటీ మెంబెర్ ఘంట. వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నందిగామ చైర్మన్ కొట్టె హరికృష్ణ (బద్రి) నందిగామ సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో జామ మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు పచ్చని, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆయన సూచించారు ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెలరోజుల పాటు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మొక్క నాటడం మాత్రమే కాదు.. దానిని సంరక్షించడం కూడా మన బాధ్యత అని పేర్కొంటూ, నాటిన ప్రతి మొక్కను క్రమం తప్పకుండా సంరక్షించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సెక్రటరీ వాసిరెడ్డి సరస్వతి, సొసైటీ మెంబర్ మరియు బీజేపీ నందిగామ మండల అధ్యక్షులు గంటా వెంకట్రావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కటుకూరి. సుందరావు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గోనెల. సత్యనారాయణ, బిజెపి నాయకులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు మరియు సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల సాకారం: సీఎం చంద్రబాబుకు అడ్వకేట్ కురగంటి రాంబాబు ధన్యవాదాలు

**నందిగామ, సెప్టెంబర్ 19, (ప్రజా వీక్షణం):**



దశాబ్దాలుగా సొంతింటి హక్కుల కోసం ఎదురుచూస్తున్న వేలాది పేద కుటుంబాల కలను సాకారం చేస్తూ, వారికి ఇళ్ల స్థలాలపై పూర్తి హక్కులు కల్పిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అడ్వకేట్ కురగంటి రాంబాబు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విశాఖపట్నంలో ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకుని ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్న వేలాది కుటుంబాలకు నేడు హక్కుదారు పట్టాలు అందించడం పేదల జీవితాల్లో ఒక చారిత్రాత్మకమైన మలుపు అని కురగంటి రాంబాబు పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా పేదలకు కేవలం ఇంటి స్థలంపై హక్కు మాత్రమే కాకుండా, తమ ఆస్తిపై చట్టబద్ధమైన భద్రత, ఆత్మగౌరవం, భవిష్యత్ తరాలకు భరోసా లభిస్తుందని ఆయన అన్నారు. పేదల సంక్షేమం, వారికి సొంతింటి కలను నిజం చేయడం లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. నేడు విశాఖపట్నంలో వేలాది కుటుంబాలకు హక్కు పత్రాలు అందించడం ద్వారా ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభిస్తోందని తెలిపారు. తాజా నివేదికల ప్రకారం 28,445 కుటుంబాలకు హక్కు పత్రాలు అందించే కార్యక్రమం చేపట్టారు. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ 28 వేల కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం మరియు పేద ప్రజల సొంతింటి కల నెరవేరబోతుందని సీఎం చంద్రబాబు అనడం ఎంతో విశేషం. “పేదవాడి సొంతింటి కలను నిజం చేయడం కంటే గొప్ప ప్రజాసేవ మరొకటి లేదు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కుటుంబాలకు నేడు తమ ఇంటిపై చట్టబద్ధమైన హక్కు కల్పించడం ఆనందదాయకం. ఈ మహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు సంబంధిత అధికారులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు” అని అడ్వకేట్ కురగంటి రాంబాబు తెలిపారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి భద్రత కల్పించే దిశగా మరిన్ని చర్యలు తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

ప్రజావీక్షణం దినపత్రిక

# GENERAL NEWS

20 ఆదివారం సెప్టెంబర్ 2026 | 7 | www.prajaveekshanam.in

## చీలపల్లి వాగులపై కల్వర్టులకు కదలిక.. వారం రోజుల్లో పనులు ప్రారంభం....

### వర్షాకాల రాకపోకల కష్టాలకు త్వరలో చెక్ --- ఎమ్మెల్సీ దండే విఠల్ హామీ....

**సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి : సెప్టెంబర్ 19( ప్రజా వీ క్షణం న్యూస్)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: సిర్పూర్ టి మండలంలోని చీలపల్లి గ్రామ ప్రజలు వర్షాకాలంలో ఎదుర్కొంటున్న రాకపోకల సమస్యకు పరిష్కారం చూపేందుకు చర్యలు చేపట్టినట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ తెలిపారు. చీలపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలోని రెండు వాగులపై కల్వర్టుల నిర్మాణానికి కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, నిర్మాణ పనులకు నిధులు మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. వర్షాలు కురిసిన ప్రతిసారీ వాగులు పొంగిపొర్లడంతో గ్రామ ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఎమ్మెల్సీ దండే విఠల్ దృష్టికి తీసుకెళ్లారు. శాశ్వత పరిష్కారంగా వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు. అయితే అటవీ శాఖ అనుమతుల ప్రక్రియ కారణంగా శాశ్వత వంతెన నిర్మాణానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని ఎమ్మెల్సీ తెలిపారు. అప్పటివరకు ప్రజలు ఇబ్బందులు పడకుండా వారం రోజుల్లోనే రెండు వాగులపై కల్వర్టుల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. దీంతో వర్షాకాలంలో రాకపోకల సమస్యకు తాత్కాలికంగా ఉపశమనం లభించనుంది. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో చీలపల్లి సర్పంచ్, ప్రజాప్రతి నిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## శివశంకర్‌నగర్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

### -- తాత్కాలిక చర్యలతో ప్రయోజనం లేదు.. శాశ్వత ప్రణాళికతో సమస్యను పరిష్కరించాలి: కాంగ్రెస్ నాయకులు

**బాలానగర్ :సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం)**

ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శివశంకర్ నగర్, ఎల్‌బీఎస్ నగర్ ప్రాంతాల్లో నెల కొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరి ష్కారం చూపాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు సరిగా ప్రవహించకపోవడం, పరిసరాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకె ళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు శనివారం ఫతేనగర్ డివిజన్ వాటర్ వర్క్స్ మేనేజర్ ఇందూజను కలిసి వినతిపత్రం అందజేశారు. శివశంకర్‌నగర్, ఎల్‌బీఎస్ నగర్ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలను ఆమెకు వివరించారు.ఎస్‌టీపీతో ఇబ్బందులు.. శాశ్వత పరిష్కారం అవసరం స్థానిక ప్రాంతాల్లోని మురుగునీటి శుద్ధి కేంద్రం కారణంగా బస్తీల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా నాయకులు మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజీ నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడకుండా, మురుగునీరు నిల్వ ఉండకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని కోరారు.వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని, మురుగునీరు ఇళ్ల పరిసరాల్లోకి చేరితే ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని తెలిపారు. అందువల్ల అప్పటికప్పుడు చేపట్టే తాత్కాలిక మరమ్మతులతో సమస్యను వాయిదా వేయకుండా, డ్రైనేజీ వ్యవస్థను సమగ్రంగా పరిశీలించి శాశ్వత పరిష్కారానికి అవసరమైన ప్రణాళిక రూపొందించాలని కోరారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవాలి డ్రైనేజీ సమస్య కారణంగా దోమలు, దుర్వాసన, అపరిశుభ్ర వాతావరణం వంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ప్రజల ఆరోగ్యం, పారిశుద్ధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సమస్యను అత్యవసరంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మేనేజర్ ఇందూజను విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే డ్రైనేజీ సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షుడు కే. రమేష్, డీసీసీ కార్యదర్శి కే. వినయ్, ఎం.డి. హమీద్, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చీటకోరు కృష్ణ, సీనియర్ నాయకులు రవి, వరాల స్వామి తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు

### సంక్షేమ పత్రానికీ రాజకీయ రంగులా? డిజైన్‌పై స్పష్టత ఇవ్వాలంటున్న ప్రజలు. -- సంక్షేమ పథకాల గుర్తింపు కార్డులా? కాంగ్రెస్ సభ్యత్వ కార్డులా? అంటూ విమర్శలు

**బాలానగర్ : సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం)**



తెలంగాణ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా నూతనంగా జారీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులపై బాలానగర్ ప్రాంతంలో చర్చ మొదలైంది. అర్హులైన కుటుంబాలకు ఆహార భద్రతతో పాటు వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు ఉద్దేశించిన ఈ కార్డుల రూపకల్పన, రంగులు, నమూనాపై కొందరు ప్రజలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కార్డు డిజైన్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ కార్డును పోలి ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వం జారీ చేసే రేషన్ కార్డు ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన గుర్తింపు పత్రం కాదని, అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అందించే ముఖ్యమైన సంక్షేమ పత్రం అని పలువురు పేర్కొంటున్నారు. ప్రభుత్వం మారినా కొనసాగాల్సిన ఇటువంటి అధికారిక పత్రాల రూపకల్పనలో రాజకీయ పార్టీలకు సంబంధించిన గుర్తింపు కనిపించకుండా, ప్రభుత్వ అధికారికతను ప్రతిబింబించేలా ఉండాలని వారు సూచిస్తున్నారు.

**డిజైన్‌పై అధికారుల వివరణ ఏంటి?**

స్మార్ట్ రేషన్ కార్డుల రూపకల్పనకు ఏ ప్రమాణాలు పాటించారు? కార్డులో ఉపయోగించిన రంగులు, నమూనాలు, చిహ్నాలను ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారు? డిజైన్ రూపొందించే సమయంలో ఏదైనా ప్రత్యేక మార్గదర్శకాలను అనుసరించారా? రాజకీయ పార్టీకి సంబంధించిన రంగులు లేదా గుర్తులను పరిగణనలోకి తీసుకున్నారా? అనే అంశాలపై పౌరసరఫరాల శాఖ అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. అయితే, కార్డు రూపకల్పనపై వస్తున్న పోలికలు ప్రస్తుతం కొందరు వ్యక్తులు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలేనని, వాటిపై అధికారిక వివరణ రావాల్సి ఉందని పలువురు పేర్కొంటున్నారు. దీంతో కార్డు డిజైన్‌పై నెలకొన్న సందేహాలకు పౌరసరఫరాల శాఖ స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.డిజైన్ కంటే అసలు ప్రయోజనం ముఖ్యం స్మార్ట్ రేషన్ కార్డులపై చర్చ కేవలం రంగులు, రూపకల్పనకే పరిమితం కాకుండా, అవి ప్రజలకు ఎంతవరకు ఉపయోగపడుతున్నాయన్నదే ప్రధాన అంశంగా మారాలని పలువురు అంటున్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి కార్డు అందుతున్నదా? రేషన్ సరఫరా సక్రమంగా జరుగుతున్నదా? కార్డు ద్వారా అందాల్సిన సంక్షేమ ప్రయోజనాలు సులభంగా అందుతున్నాయా? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.అర్హత ఉన్నప్పటికీ కార్డులు అందని కుటుంబాలు, కార్డుల్లో పేర్లు లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్న కుటుంబాలకు సత్వర పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. కార్డు జారీతో పాటు దాని వినియోగం, వివరాల సవరణ, కుటుంబ సభ్యుల వివరాల మార్పులు వంటి సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

**రాజకీయాలకు అతీతంగా ఉండాలనే ప్రజల డిమాండ్**

రేషన్ కార్డు అనేది ఏ ఒక్క రాజకీయ పార్టీకి చెందిన పత్రం కాదని, ప్రజలకు సంక్షేమ హక్కులను అందించే ప్రభుత్వ అధికారిక గుర్తింపు పత్రంగా ఉండాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. అందువల్ల స్మార్ట్ రేషన్ కార్డుల రూపకల్పనపై వస్తున్న సందేహాలను నివృత్తి చేసి, కార్డు డిజైన్‌కు సంబంధించిన ప్రమాణాలు, ఉద్దేశాలను ప్రజలకు వెల్లడించాలని వారు కోరుతున్నారు. మొత్తంగా, స్మార్ట్ రేషన్ కార్డుల రూపకల్పనపై వినిపిస్తున్న అభ్యంతరాలకు ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ ఎలాంటి వివరణ ఇస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో అర్హులైన ప్రతి కుటుంబానికి కార్డు అందించడం, రేషన్ సరఫరాను సక్రమంగా కొనసాగించడం, కార్డు ద్వారా అందాల్సిన సంక్షేమ ప్రయోజనాలను సులభంగా అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముందున్న అసలు పరీక్షగా నిలుస్తోంది.

## వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

### - దేవాలయ ఆలయ పునః నిర్మాణాలు నాణ్యతతో పూర్తిచేయాలి - భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 19(ప్రజా వీక్షణం):**



భద్రాచలం పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా శాంతియుతంగా సురక్షితంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేపెట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం భద్రాచలం గోదావరి నది తీర ప్రాంతంలో నిమజ్జన ఘాట్‌ల వద్ద జరుగుతున్న నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనానికి లాంచీలు బారికేడింగ్ లైటింగ్ సీ.సీ కెమెరాల పర్యవేక్షణ తాగునీరు వైద్య బృందాలు గజ ఈతగాళ్లు వంటి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ వివరించారు. నదీ తీర ప్రాంతంలో ఎటువంటి అపశృతి జరగకుండా విస్తృతంగా భద్రతతో కూడిన రక్షణ చర్యలు చేపట్టాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ్, డీఎస్పీ అరుణ్ కుమార్ లకు సూచించారు. ఈ నెల 24, 25, 26వ తేదీల్లో జరిగే నిమజ్జనానికి పోలీస్ రెవెన్యూ రవాణా వైద్య ఆరోగ్య అగ్నిమాపక అటవీ ఇరిగేషన్ దేవాదాయ పంచాయతీ శాఖల అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఉన్నతాధికారులకు సమాచారం అదించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వినాయక నిమజ్జనానికి భద్రాచలం రానున్నారని తెలిపారు. నిర్దేశించిన ప్రదేశాలలోనే వినాయక నిమజ్జనం చేయాలని ప్రణాళికా బద్దంగా పనిచేసేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. వాహనాలను నిర్దిష్ట పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలపాలని చిన్నపిల్లలు వృద్ధులు మహిళలు నదీ ఘాట్ ప్రాంతంలో జాగ్రత్తలు పాటించాలని భక్తులకు సూచించారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాలకు రాకూడదని విగ్రహాల నిమజ్జనం క్రమపద్ధతిలో జరగాలని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. భక్తులకు గణేశ మండపాల నిర్వాహకులు వినాయక విగ్రహాల ఊరేగింపులో భక్తులు క్రమశిక్షణతో వ్యవహరించాలని పెద్ద సంఖ్యలో గుంపులు ఏర్పడి అల్లర్లు చేయకుండా శాంతియుతంగా ఊరేగింపులు నిర్వహించాలన్నారు. ఊరేగింపుల సమయంలో డీజేలు అధిక శబ్దపూరిత మ్యూజిక్ వాడకూడదని ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకుండా మున్సిపల్ పోలీస్ శాఖల సూచనల మేరకు మాత్రమే ఊరేగింపులు కొనసాగించాలన్నారు. జిల్లా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో క్రమశిక్షణతో శాంతియుతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. దేవాలయ నిర్మాణ పనులు పరిశీలన..దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పున నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఉత్తర ద్వార దర్శనం చిత్రకూట మండపం పరిసరాలను, గోశాల ప్రాంతాన్నీ అన్నదాన సత్రం విస్తా కాంప్లెక్స్ శివాలయానికి వెళ్లే మార్గం రామాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మాడవీధులను పరిసర ప్రాంత అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభివృద్ధికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్స్ ను ఆలయ నిర్మాణ పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని తెలియజేసారు. ఎటువంటి నాణ్యతా లోపాలు లేకుండా దశాబ్దాల కాలం పాటు నిర్మాణాలు ప్రతిష్టంగా ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల ప్రారంభంలోపు గోదావరి పరివాహక ప్రాంతంలో గల గోదావరి ఘాట్లు నిర్మాణాలు అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ, డీఎస్పీ అరుణ్ కుమార్, పంచాయతీ ఈఓ శ్రీనివాస్ రావు, దేవాలయ ఈవో దామోదర్ రావు, ఏం.వీ.ఐ సంఘం వెంకట పుల్లయ్య, ఇరిగేషన్ ఏఈఈలు రవితేజ, గణేష్, ఐ.టీ.సీ ప్రతినిధులు చెంగల్ రావు, దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌సిసి శిక్షణకు వేదిక కానున్న లోటస్ హైస్కూల్

### ఎన్‌సిసి తనిఖీ కమిటీ పరిశీలన.. క్రీడా, శిక్షణ సదుపాయాలపై సంతృప్తి

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం)**




తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలోని లోటస్ హైస్కూల్ సీనియర్ సెకండరీ ప్రాంగణాన్ని శనివారం ఎన్‌సిసి తనిఖీ కమిటీ సందర్శించింది. 110 కంపెనీ ఎన్‌సిసి, ఏలూరు బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అమిత్ పాండే పాఠశాలలోని క్రీడా ప్రాంగణం, వ్యాయామం, శిక్షణకు అవసరమైన మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు ఎన్‌సిసి కేడెట్ల శిక్షణకు ఎంతగానో అనుకూలంగా ఉన్నాయని కల్నల్ అమిత్ పాండే అభినందించారు. విద్యార్థులకు అవసరమైన శిక్షణ అందించేందుకు పాఠశాల ప్రాంగణం అనువుగా ఉందని కితాబిచ్చారు. పాఠశాలకు ఎన్‌సిసి మంజూరు కావడం పట్ల పాఠశాల కార్యదర్శి, కరస్పాండెంట్ బొలిశెట్టి రాజేష్ సంతోషం వ్యక్తం చేశారు. చిన్నతనం నుంచే విద్యార్థుల్లో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెంపొందించడంలో ఎన్‌సిసి కీలకపాత్ర పోషిస్తుందని వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బొలిశెట్టి దేవి ప్రియ మాట్లాడుతూ పాఠశాలలో ఎన్‌సిసి అందుబాటులోకి రావడంతో తమపై బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఎన్‌సిసి శిక్షణ అందిస్తూ, వారిని క్రమశిక్షణ కలిగిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. దేశసేవ పట్ల విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించేలా కార్యక్రమాలను నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్‌సిసి అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

GENERAL NEWS
ప్రజావీక్షణం దినపత్రిక
20 ఆదివారం సెప్టెంబర్ 2026
www.prajaveekshanam.in


# మాదిగల పెన్షన్లు ఇతరులకు కేటాయించొద్దు సుధాకర్ మాదిగ

నందిగామ, సెప్టెంబర్ 19:(ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా నందిగామలో మాదిగలకు కేటాయించిన చెప్పులు కుట్టే, డప్పు కళాకారుల పెన్షన్లను ఇతరులకు కేటాయించడాన్ని అడ్డుకుంటామని ఎం అర్ పి ఎస్ ఆంధ్ర వ్యవస్థాపక అధ్యక్షులు దొండపాటి సుధాకర్ మాదిగ హెచ్చరించారు. శనివారం నందిగామ ఆర్డీవో కార్యాలయంలో ఏవో కి మాదిగ కులస్తులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదిగలు ఆది జాంబవంతుని వారసులమని, సమాజాన్ని దుర్గంధం నుండి కాపాడుతూ చనిపోయిన జంతువులను ఊరి బయటకు తీసుకెళ్లి, చర్మాన్ని ఒలిచి చెప్పులు కుట్టిన చరిత్ర తమదన్నారు. అలాగే డప్పు ద్వారా గ్రామ సమాచారాన్ని ప్రజలకు చేరవేసిన ఘనత మాదిగలదని, అందుకే ప్రభుత్వం చెప్పు, డప్పు కళాకారులకు పెన్షన్లు కేటాయించిందన్నారు.అయితే ఎస్సీ ల పేరుతో తమ కులవృత్తి పెన్షన్లను మాల కులస్తులకు కూడా ఇవ్వడం అన్యాయమని ఆరోపించారు. ఎస్సి జాబితాలో 59 కులాలు ఉన్నా, ప్రతి కులానికి ప్రత్యేక వృత్తి ఉందని, మాలలకు నేత వృత్తి ఉంటే తమ పెన్షన్లు వారికి ఇవ్వడం కుట్రలో భాగమేనన్నారు. బీసీ లలో 104 కులాలకు ఆయా కులాల అవకాశాలు ఆ కులాలకే ఇస్తున్నప్పుడు, ాజలలో మాదిగల అవకాశాలను వేరే కులాలకు ఇవ్వడం సరికాదన్నారు.మాల కులంపై ప్రేమ ఉంటే వారి ఆస్తులు ఇవ్వాలి కానీ, మాదిగలకు రావాల్సిన పెన్షన్లను పక్కదారి పట్టించడం న్యాయం కాదని, దీనిపై ఏ స్థాయి ఉద్యమానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి వేల్పుల రమేష్ మాదిగ, చందర్లపాడు మండల ఇన్చార్జి కోట సత్యానందం మాదిగ, నూకపోగు జ్యోతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# విఘ్నేశ్వరుని సన్నిధిలో భక్తిశ్రద్ధలతో పూజలు....

## గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం నిర్వహించిన మాజీ సర్పంచ్ దంపతులు....

దేవరకద్ర, సెప్టెంబర్ 19 ప్రజా విక్షణం

నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల కేంద్రంలో యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ గణేష్ మండపంలో ప్రతిష్ఠించిన గణనాథునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం కౌకుంట్ల మాజీ సర్పంచ్ స్వప్న కిషన్‌రావు దంపతులు గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి, విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందారు.అనంతరం గణనాథునికి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తదనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల సర్పంచ్ నరేష్‌కుమార్, ఎంపీడీవో శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి బుచ్చన్న, ఈవో శివకుమార్, ఆంజనేయులు, రాజు, ఛత్రపతి శివాజీ గణేష్ యువజన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. మండపం పరిసరాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.




# వంజిరిలో లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ....

సిరిపూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం న్యూస్ )

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం వంజిరి గ్రామ పంచాయతీ లోని రేషన్ లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గౌత్రే లక్ష్మి (గోపాల్) లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. రేషన్ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత సిబ్బంది సహకరించాలని సూచించారు. స్మార్ట్ కార్డులు అందుకోవడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భరత్, రేషన్ డీలర్ లీలా, గ్రామస్థులు, రేషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# భూ రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

## - భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్

## - డిజిటల్ భూ రీ సర్వే పనుల పరిశీలన

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 19(ప్రజా వీక్షణం):

భూ రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. భద్రాద్రి జిల్లాలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అందులో భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పరికరాలను వినియోగిస్తూ చేపడుతున్న డిజిటల్ భూ రీ సర్వే ప్రక్రియను బూర్గంపాడు మండలంలోని పినపాక పట్టీ నగర్ రెవెన్యూ విలేజ్ అంజనాపురం ప్రాంతంలో డిజిటల్ భూ రీ సర్వే పనుల జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సర్వేలో అనుసరిస్తున్న విధానం భూముల కొలతలు వివరాల నమోదు తదితర అంశాలను బూర్గంపాడు తహసీల్దార్ ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన సర్వే పనుల పురోగతిపై సమీక్షించి నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత లైసెన్సు సర్వేయర్లు యుగేందర్, అనూష లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ క్రమంలో 118 సర్వే నెంబర్ లో 1863 ఎకరాలకు గాను 1698 ఎకరాలు రీ సర్వే పూర్తయిందని జిల్లా కలెక్టర్ కు సర్వేర్లు తెలియజేశారు. అటవీశాఖకు సంబంధించిన భూములు సుమారు 200 ఎకరాలు ఉండగా వాటికి అనుమతులు వస్తే సరిహద్దులు సర్వే పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం స్థానిక రైతులు తమ్మినేని వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, కొట్టే వెంకటేశ్వర్లు, భూనోత్ రాజు, దాసరి ఆదినారాయణ జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి భూ రీ సర్వేకు సంబంధించి వారి అభిప్రాయాలు సమస్యలు సందేహాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే సమయంలో భూ యజమానులు తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న రీ సర్వే ద్వారా భూముల వివరాలు మరింత కచ్చితంగా నమోదు కావడంతో పాటు భవిష్యత్‌లో భూ సంబంధిత సమస్యలను తగ్గించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అధికారులు సర్వే సిబ్బంది రైతులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రీ సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేలా సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో పినపాక పట్టీ నగర్ సర్పంచ్ బాణోత్ పద్మ, ఉప సర్పంచ్ వెంకటరమణ, అధికారులు, సిబ్బంది స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.





# అగ్ని ప్రమాద బాధిత విద్యార్థికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆపన్నహస్తం

## వైద్య చికిత్సకు రూ.10 వేల ఆర్థిక సాయం

తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం)

అగ్ని ప్రమాదంలో గాయపడి వైద్య చికిత్స పొందుతున్న కళాశాల విద్యార్థి పాలూరి థోరన్‌కు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో గాయపడిన థోరన్ ఆ దేవుని దయతో త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు. ప్రస్తుతం అతనికి అవసరమైన వైద్య చికిత్స అందేలా పూర్తి సహకారం అందిస్తున్నామని చెప్పారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం మన బాధ్యత అని, విద్యార్థి కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామని తెలిపారు. థోరన్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# చిన్నారుల భారీ ఊరేగింపుతో గణనాథుడికి ఘన వీడ్కోలు

నందిగామ సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం )

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలోని రెండో వార్డులో శ్రీ గణేష్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ ఊరేగింపు భక్తి మేళతాళాలు, డప్పుల నడుమ ఉత్సాహంగా సాగింది. చిన్నారులు నిర్వహించిన వివిధ కార్యక్రమాలు స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.కమిటీగా ఏర్పడిన యువత సభ్యులు పూజా కార్యక్రమాలతో పాటు పలు భక్తి కార్యక్రమాలను నిర్వహిస్తూ వేడుకలను విజయవంతం చేశారు. చిన్నారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో రెండో వార్డులో పండుగ వాతావరణం నెలకొంది.లడ్డూ వేలంలో రూ.5,500వినాయకుడి లడ్డూ వేలం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ వేలంలో తమ్మవరపు మల్లికార్జునరావు--కళావతి దంపతులు రూ.5,500కు లడ్డూను దక్కించుకున్నారు. కార్యక్రమంలో యువకులు,చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

## - నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

## - ఇల్లందు డీఎస్పీ వెంకన్నబాబు

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 19(ప్రజా వీక్షణం):

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఇల్లందు డీఎస్పీ వెంకన్నబాబు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం ఇల్లందు పోలీస్ స్టేషన్లో సబ్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు డీఎస్పీ వెంకన్నబాబు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రౌడీషీటర్లు ఇకపై ఎలాంటి నేర కార్యకలాపాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా నేరాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్ల కదలికలు ప్రవర్తనపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఎవరైనా బెదిరింపులు దాడులు అక్రమ కార్యకలాపాలు లేదా ఇతర నేరాలకు పాల్పడితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. రౌడీషీటర్లు తమ గత నేర చరిత్రను పక్కనపెట్టి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవిస్తూ సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని డీఎస్పీ వెంకన్నబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు సురేష్, సత్యనారాయణ, ఎస్సైలు తిరుపతి, ఉమా, సారంగపాణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# భక్తి శ్రద్ధతో గణపతికి పూజలు..

దేవరకద్ర, సెప్టెంబర్ 19 ప్రజా విక్షణం

మహా గణపతికి ఆరవ రోజు అయినా శనివారం రాత్రి తెలుగువాడలో ఏర్పాటు చేసిన మహా గణపతి విగ్రహానికి భక్తి శ్రద్ధతో భక్తులు పూజ కార్యక్రమాలు చేశారు. అక్కడ అర్చకులు ప్రాణేశ చారి, గణపతికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. తదుపరి అక్కడ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ పూజ కార్యక్రమంలో మహిళలు యువకులు పిల్లలు పాల్గొన్నారు.



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

# ఆపదలో ఉన్న ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ... వైద్య చికిత్స కోసం రూ.2,13,500/- ఎల్ఓసీ అందజేత!

### కామవరపుకోట మండలం గుంటుపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి వికాస్‌కు భరోసా కల్పించిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

### అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడి కుటుంబానికి అండగా నిలిచిన జననేత

### రేయింబవళ్లు తేడా లేకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడిగా ప్రశంసలు

### కృతజ్ఞతలు తెలిపిన బాధితుడి కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు

**కామవరపుకోట మండలం సెప్టెంబర్ 19(ప్రజా వీక్షణం)**



ఏలూరు జిల్లాలోని చింతలపూడి నియోజకవర్గంలో ప్రజల కష్టసుఖాల్లో నిత్యం ముందుండే శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మరోసారి తన పెద్ద మనసును చాటుకున్నారు. నియోజకవర్గంలోని ఏ మూలన ఏ చిన్న ఆపద వచ్చినా, క్షణం ఆలస్యం చేయకుండా స్పందించే నాయకుడిగా ఆయన ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. తాజాగా, అనారోగ్యంతో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ నిరుపేద యువకుడికి వైద్యం అందించేందుకు ఆయన చూపిన చొరవ సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది.కామవరపుకోట మండలం, గుంటుపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి జగదీష్ కుమారుడు తూర్పాటి వికాస్ తీవ్రమైన అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం చేయించవలసి రావడంతో, ఆ నిరుపేద కుటుంబానికి దవాఖానా ఖర్చులు తలకు మించిన భారంగా మారాయి. ఆర్థిక స్థోమత లేక దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబం సహాయం కోసం చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ని ఆశ్రయించింది.విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్, బాధితుడి పరిస్థితి తీవ్రతను గుర్తించి ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు చేపట్టారు. వైద్య చికిత్సల నిమిత్తం ప్రభుత్వం నుండి అధికారికంగా రూ. 2,13,500/- (రెండు లక్షల పదమూడు వేల ఐదు వందల రూపాయలు) విలువైన ఎల్ఓసీ మంజూరు చేయించి బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.అలగే సమయంతో సంబంధం లేకుండా, రాత్రి పగలు తేడా లేకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పనిచేస్తున్నారని గుంటుపల్లి గ్రామ ప్రజలు కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు."మా కుమారుడు వికాస్ అనారోగ్యంతో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో మాకు ఏం చేయాలో అర్థం కాలేదు. అటువంటి కష్ట సమయంలో మేము ఎమ్మెల్యే ని సంప్రదించగానే, ఆయన రాత్రి పగలు అనే తేడా లేకుండా వెంటనే స్పందించి మాకు అండగా నిలిచారు. రూ. 2,13,500 ఎల్ఓసీ రూపంలో ఆర్థిక సహాయం అందించి మా బిడ్డ ప్రాణాలు నిలిపేందుకు దేవుడిలా ముందుకొచ్చారు. ఎమ్మెల్యే రోషన్ కుమార్ రుణం మా కుటుంబం జీవితాంతం గుర్తుపెట్టుకుంటుంది" అని కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు.పేదరికంతో సతమతమవుతున్న ఎన్నో కుటుంబాలకు వైద్య సహాయం అందించడంలో సొంగా రోషన్ కుమార్ ఎప్పుడూ ముందుంటారని పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు తెలిపారు. ఈ సహాయం అందించిన ఎమ్మెల్యేకు నియోజకవర్గంలోని ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# కాలువ గట్టుల పరిశుభ్రతకు భారీ క్లీనింగ్ డ్రైవ్

### చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను కాలువల్లో వేయవద్దు

### ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం)**






తాడేపల్లిగూడెం పట్టణంలో స్వచ్ఛతకు పెద్దపీట వేస్తూ పురపాలక సంఘం ఆధ్వర్యంలో 'స్వచ్ఛత హి సేవ--2026'లో భాగంగా తణుకు రోడ్ కాలువ గట్టుపై శనివారం భారీ శుభ్రతా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పెషల్ గ్రేడ్ కమిషనర్ ఎం. ఏసుబాబు నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, కమిషనర్ ఏసుబాబు స్వయంగా చీపుర్లు, పారలు చేతబట్టి కాలువ గట్టుపై పేరుకుపోయిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. జేసీబీలు, ట్రాక్టర్ల సహాయంతో కాలువ గట్టుపై పేరుకుపోయిన వ్యర్థాలు, గుర్రపుడెక్కను పూర్తిగా తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కాలువల్లోకి మురుగు నీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వదలవద్దని తెలిపారు. కాలువ నీటిని కలుషితం చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ నీరు ప్రజల దాహార్తిని తీర్చడంతో పాటు వ్యవసాయానికి ఎంతో ఉపయోగకరమని చెప్పారు. భూగర్భ జలాల పరిరక్షణకు కూడా కాలువలు కీలకమని తెలిపారు. కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. కాలువ గట్టులను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పరిసరాలను కూడా స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ప్రజలు కూడా మున్సిపల్ సిబ్బందికి సహకరించి చెత్తను కాలువల్లో వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని కోరారు. స్పెషల్ గ్రేడ్ కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కాలువ గట్టులను దశలవారీగా శుభ్రం చేస్తున్నామని తెలిపారు. కాలువ గట్టులపై చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ డి. భవాని బాబు, మున్సిపల్ ఇంజనీర్ వై. వెంకటరమణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జి. సీతారాం, మున్సిపల్ మేనేజర్ పి. ప్రసాదరావు, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు మేనేజర్ ఎం. నాగరాజు, టౌన్ ప్లానింగ్ అధికారి వీరమల్లు జగదీశ్వరరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి. అశోక్ కుమార్, ఎన్విరాన్మెంటల్ డిప్యూటీ ఇంజనీర్ రామారావు, ఎన్విరాన్మెంటల్ అసిస్టెంట్ ఇంజనీర్ హరీష్, శానిటేషన్ సూపర్‌వైజర్ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు భరోసాగా సీఎం సహాయ నిధి...

### - గండిగూడెంలో లబ్ధిదారునికి వైద్య ఖర్చుల చెక్కు అందజేత

### - కూటమి నాయకుల చొరవ.. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సహకారం

**టి.నరసాపురం, సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం)**



రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఏపీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదలకు శ్రీరామరక్షగా నిలుస్తున్నాయి. అనారోగ్య బారిన పడి, ప్రాణాపాయం నుండి బయటపడి వైద్య చికిత్స అనంతరం కోలుకుంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆసరాగా నిలుస్తోంది. ఇందులో భాగంగానే టి.నరసాపురం పంచాయతీ పరిధిలోని గండిగూడెం గ్రామానికి చెందిన ప్రగడ భద్రయ్య నాయుడు (తాతారావు) గారికి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 33,739/- విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును శనివారం ఉదయం అత్యంత ఆప్యాయంగా బాధితుని ఇంటి వద్దనే నేరుగా అందజేశారు.ఈ సంక్షేమ కార్యక్రమానికి స్థానిక కూటమి నాయకులు ప్రముఖ అతిథులుగా విచ్చేశారు. టి.నరసాపురం సొసైటీ చైర్మన్ జోనుబోయిన సోంబాబు (టీడీపీ),అలాగే పోలవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు జనసేన సీనియర్ నాయకులు జట్ల సత్యనారాయణ, చింతలపూడి నవీన్ (జనసేన) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని బాధితునికి చెక్కును బహూకరించారు.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.. సాధారణంగా ఏ కుటుంబమైనా అనారోగ్యం బారిన పడితే శారీరక వేదనతో పాటు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి దుస్థితి నుండి పేదలను గట్టెక్కించాలనే ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని అత్యంత పారదర్శకంగా, ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని గుర్తుచేశారు. పోలవరం గౌరవ శాసనసభ్యులు చిర్రి బాలరాజు గారి ప్రత్యేక చొరవ మరియు సహకారంతో ఈ సహాయం సకాలంలో బాధితునికి అందడం చాలా సంతోషదాయకమని వారు పేర్కొన్నారు. భద్రయ్య నాయుడు గారు త్వరగా సంపూర్ణ ఆరోగ్యాన్ని కోలుకుని పూర్వ వైభవం సంతరించుకోవాలని మనసారా ఆకాంక్షించారు.ప్రభుత్వం నుండి అందిన సాయం పట్ల లబ్ధిదారుడు భద్రయ్య నాయుడు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు కష్టకాలంలో అన్ని విధాలుగా అండగా నిలిచి, సీఎం సహాయ నిధి చెక్కు సకాలంలో అందేలా ప్రత్యేక కృషి చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గారికి, ప్రభుత్వ సిబ్బందికి మరియు కూటమి నాయకులకు తన హృదయ పూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ సాయం తమ కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.చెక్కు అందజేత కార్యక్రమం అనంతరం నాయకులు మరియు గ్రామస్థులు కలిసి స్థానిక రామాలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఎంతో శ్రద్ధగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని దర్శించుకుని,



ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి తమ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో అందరూ సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాని ఆ దేవుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గండిగూడెం గ్రామ పెద్ద కొరివి శేషారావు, కూటమి నాయకులు చింతలపూడి నవీన్, తోట సత్యనారాయణ, పింగుల మధు, కిలారు నరసింహారావు, రాచబంటు వేములయ్య, సునీల్, పబ్బు జయరాజు, మోదుగు రామారావు, కొక్కొండ చారి, ముఖ్య, హరి, శివ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాలాజీ నగర్ లో ఘనంగా గణపతి పూజలు..

**దేవరకద్ర సెప్టెంబర్ 19 ప్రజా వీక్షణం**

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని బాలాజీ నగర్ లో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు అయిన శనివారం రాత్రి ప్రజలు భక్తి శ్రద్ధతో గణపతికి పూజ చేశారు. అక్కడ మహిళలు కూడా భక్తితో పూజలు చేసిన అనంతరం పాటలు పాడారు. బాలాజీ నగర్ గణపతి ప్రజలకు ఎప్పుడు ఆశీస్సులు కలిగి ఉండాలని ప్రజలు కోరారు.





# గణపతి పూజలో పాల్గొన్న మాజీ ఎంపీపీ రమా శ్రీకాంత్ యాదవ్..

**దేవరకద్ర సెప్టెంబర్ 19 ప్రజావి క్షణం**

అంబేద్కర్ నగర్ కాలనీలో ఏర్పాటు గణేష్ విగ్రహానికి శనివారం రాత్రి మాజీ ఎంపీపీ రమ శ్రీకాంత్ యాదవ్ ప్రత్యేకంగా పూజ చేశారు. తదుపరి ఆయనకు శాలు వాతో ఘనంగా సన్మానించారు. తదుపరి అక్కడ గ్రామానికి చెందిన జయరాజు భక్తు లకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు . కార్యక్రమంలో పార్టీ నాయ కులు కార్యకర్తలు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చింతలపూడిలో ఘనంగా 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం

### తహసీల్దార్, పోలీస్ స్టేషన్ మరియు సబ్ జైలు పరిసర ప్రాంతాల్లో జోరుగా శ్రమదానం

### పాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకులు కాల్నీడి రాంబాబు మరియు పలు శాఖల సిబ్బంది

**చింతలపూడి, సెప్టెంబర్ 19:(ప్రజా వీక్షణం)**

పరిశుద్ధతను పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా చింతలపూడి పట్టణంలో శనివారం ఉత్సాహభరిత వాతావరణంలో శ్రమదానం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాల్నీడి రాంబాబు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, స్వయంగా చీపురు పట్టి పరిశుద్ధతా కార్యచరణను ముందుకు నడిపించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ మరియు సబ్ జైలు ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని ఈ స్వచ్ఛతా కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా కార్యాలయాల ఆవరణలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలను తొలగించి, చెత్తాచెదారాన్ని ఏరివేశారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవనందించే పవిత్ర స్థానాలని, అలాంటి ప్రాంతాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని కాల్నీడి రాంబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది, సబ్ జైలు సిబ్బందితో పాటు పలు మండల స్థాయి అధికారులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా భాగస్వామ్యులయ్యారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, 'స్వర్ణాంధ్ర' సాధనలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



# 14 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన హాస్టల్ వార్డెన్

## ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో దాడి

ఖమ్మం సెప్టెంబర్ 19(ప్రజా వీక్షణం)




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం సత్యనారాయణపురంలోని ఐటీడీఏ ఎస్టీ బాయ్స్ హాస్టల్‌లో అవినీతి బండారం బయటపడింది. హాస్టల్‌లో కుక్ (వంట మనిషి) ఉద్యోగం ఇవ్వడం కోసం వార్డెన్ భూక్యా వాల్‌సింహ రూ. 14 వేలు లంచం డిమాండ్ చేశాడు.లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడైన కుక్ నేరుగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలోని అధికారులు పక్కా ప్రణాళికతో హాస్టల్‌పై దాడి చేశారు. ఈ దాడిలో వార్డెన్ వాల్‌సింహ బాధితుడి నుంచి రూ. 14 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. మారమూల ప్రాంతాల్లో కూడా అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదని, ఎవరికైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే తమను సంప్రదించాలని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# రాత్రివేళ వాహనాల బ్యాటరీలు చోరీ చేస్తున్న వ్యక్తి అరెస్ట్

## రూ.1 లక్ష విలువైన 16 బ్యాటరీలు స్వాధీనం..

## ఐదు కేసులు ఛేదించిన కేయూసీ పోలీసులు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం న్యూస్)

రాత్రి వేళల్లో పార్కింగ్ చేసి న ట్రాక్టర్లు, లారీల నుంచి బ్యాటరీలను చోరీ చేస్తున్న వ్యక్తిని కేయూసీ పోలీసు లు అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి సుమారు రూ.1 లక్ష విలువైన 16 బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు.కేయూసీ ఇన్‌స్పెక్టర్ ఎస్. రవికుమార్ తెలిపిన వివ రాల ప్రకారం.. బాలసము ద్రం ప్రాంతానికి చెందిన పస్తం అయిలు కుమార్ (35) ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గతంలో కూడా చోరీ కేసుల్లో నింది తుడిగా ఉన్న అతను, ఇటీ వల రాత్రివేళల్లో జవహర్ కాలనీ, వడ్డేపల్లి, మిల్స్ కాలనీ, మడికొండ ప్రాంతా ల్లో పార్కింగ్ చేసినట్రాక్టర్లు, లారీలను లక్ష్యంగా చేసు కుని బ్యాటరీలను చోరీ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.ఈ ఘటనలపై కేయూసీ, మడికొండ,మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధి లో ఐదు కేసులు నమోద య్యాయి. దర్యాప్తు చేపట్టి న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, ఐదు చోరీల కు పాల్పడినట్లు అంగీకరిం చినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి 16 బ్యాటరీల ను రికవరీ చేశారు.నిందితుడిపై గతంలోనూ పలు చోరీ కేసులు నమోదై నట్లు పోలీసులు తెలిపా రు. కేసులను త్వరితగతిన ఛేదించిన కేయూసీ ఇన్ స్పెక్టర్ ఎస్. రవికుమార్, ఎస్ఐ కె. నవీన్ కుమార్, క్రైమ్ సిబ్బంది అహ్మద్ పాషా, రాజశేఖర్లను హను మకొండ ఏసీపీ నర్సింహా రావు, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ అభినం దించారు.






# ఎంపీల్యాడ్స్ పనులను త్వరగా పూర్తి చేయాలి

## కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం న్యూస్)

ఎంపీల్యాడ్స్ నిధులతో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పా యి అధికారులను ఆదేశిం చారు. శనివారం కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారు లతో ఎంపీల్యాడ్స్ పనుల పురోగతిపై సమీక్ష నిర్వ హించారు. పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు మిగిలిన పనులను వేగ వంతం చేయాలని సూచిం చారు. వారం రోజుల్లో మరో సారి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. సమా వేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, ఆర్అండ్‌బీ, పంచా యతీరాజ్, మిషన్ భగీ రథ, టీజీఐడీసీ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనం సందర్భంగా ట్రైసిటీలో ట్రాఫిక్ ఆంక్షలు






## 23 నుంచి 25 వరకు ఆంక్షలు

## ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలి

## సీపీ ఎన్. శ్వేత

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం న్యూస్)

వినాయక నిమజ్జనం సంద ర్భంగా వరంగల్, హనుమ కొండ, కాజీపేట ట్రైసిటీ పరిధిలో ఈ నెల 23వ తేదీ ఉదయం 10 గంటలనుంచి 25వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్ష లు అమల్లో ఉంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ తెలి పారు. నిమజ్జన శోభాయా త్ర సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా భారీ వాహనాలు, బస్సు లు, ఇతర వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారు.

**భారీ వాహ నాలకు ప్రత్యామ్నాయ మార్గాలు:**

ములుగు, భూపాలపల్లి వైపు నుంచి హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలు ఆరే పల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు (ఓ ఆర్ ఆర్) మీదుగా వెళ్లాలి.భూపాలపల్లి--పరకాల నుంచి ఖమ్మం వెళ్లే వాహనాలు ఆరేపల్లి-- కరుణాపురం--వెంకటాపూర్--ఐనవోలు--పున్నేలు క్రాస్‌రోడ్ మీదుగా వెళ్లాలి. కరీంనగర్ నుంచి ఖమ్మం వైపు వెళ్లే భారీ వాహనాలు చింతగట్టు వద్ద ఓ ఆర్ ఆర్ ఎక్కి యూటర్న్ తీసుకుని ఇదే మార్గంలో వెళ్లాలని సూచించారు.

**ఖమ్మం నుంచి కరీంనగర్, హైదరాబాద్ వైపు వెళ్లే భారీ వాహనాలు**

పున్నేలు క్రాస్‌రోడ్-- ఐనవోలు ఆర్చ్-- వెంకటా పూర్--కరుణాపురం మార్గా న్ని వినియోగించాలి. హైద రాబాద్ నుంచి ఖమ్మం వెళ్లే వాహనాలు కరుణాపురం--వెంకటాపూర్--ఐనవోలు--పున్నేలు క్రాస్‌రోడ్ మీదుగా వెళ్లాలి. నగరంలోకి వచ్చే భారీ వాహనాలను నగర శివార్లలోనే నిలిపివేయాల ని, నిమజ్జనం సమయంలో నగరంలోకి భారీ వాహనా లను అనుమతించబోమని పోలీసులు తెలిపారు.

**హైదరాబాద్ నుంచి నర్సంపేట వెళ్లే భారీ వాహనాలు**

కరుణాపురం--ఓఆర్ఆర్--ఆరేపల్లి--ఆత్మకూరు--కటాక్షపూర్--మల్లంపల్లి మీదుగా వెళ్లాలి. నర్సంపేట నుంచి వరంగల్, హైదరా బాద్ వైపు వెళ్లే వాహనాలు మల్లంపల్లి--కటాక్షపూర్--ఆత్మకూరు--ఆరేపల్లి--ా== మార్గాన్ని వినియోగించాలి.

**సిటీ బస్సులు, చిన్న వాహనాలకు మార్గాలు:**

ములుగు, పరకాల వైపు నుంచి వచ్చే బస్సులు పెద్దమ్మగడ్డ--కెయుసి--సి.వి.పి. అంబేద్కర్ సెంటర్-- ఏషియన్ శ్రీదేవి మాల్ మీదుగా బస్టాండ్‌కు చేరుకోవాలి. హన్మకొండ బస్టాండ్ నుంచి ములుగు, కరీంనగర్ వైపు వెళ్లే బస్సు లు ఏషియన్ శ్రీదేవి మాల్-- అంబేద్కర్ సెంటర్-- సిపిఓ--కె యు సి జంక్షన్ మీదుగా వెళ్లాలి.

**నర్సంపేట, కొత్తగూడెం, భద్రాచలం, తొర్రూరు, ఖమ్మం వైపు వెళ్లే బస్సులు**

బాలసముద్రం--అదాలత్--హంటర్‌రోడ్ మీదుగా వెళ్లాలి. వరంగల్ బస్టాండ్ నుంచి హన్మకొండ వైపు వచ్చే బస్సులు చింతల్ బ్రిడ్జి--రంగశాయిపేట--నాయుడు పెట్రోల్ పంప్-- ఉర్సుగుట్ట--అదాలత్--బాలసముద్రం మార్గంలో వెళ్లాలి.

**కాజీపేట నుంచి వరంగల్ వైపు వెళ్లే కార్లు, ఇతర చిన్న వాహనాలు**

ఫాతిమా జంక్షన్--వడ్డేపల్లి చర్చి--కె యు సి జంక్షన్-- పెద్దమ్మగడ్డ--ములుగు రోడ్డు--యంజియం--జెమిని--పోతన జంక్షన్--అండర్ బ్రిడ్జి--హెడ్ పోస్టాఫీస్--- వరంగల్ బస్టాండ్-- వెంకట్రామ్ సర్కిల్ మార్గా న్ని వినియోగించాలి. వరంగల్ నుంచి కాజీపేట వైపు వెళ్లే వాహనాలు ఇదే మార్గాన్ని రివర్స్ దిశలో అనుసరించాలి.

**వినాయక విగ్రహాల వాహనాలకు ప్రత్యేక మార్గాలు:**

సిద్ధేశ్వర గుండంలో నిమజ్జ నం అనంతరం వాహనాలు శాయంపేట వైపు వెళ్లే రోడ్డును వినియోగించాలి. శాయంపేట వైపు నుంచి వచ్చే విగ్రహాల వాహనాలు హంటర్‌రోడ్--అదాలత్--హన్మకొండ చౌరస్తా మీదుగా వెళ్లాలి. ఎక్సైజ్ కాలనీ, రెవెన్యూ కాలనీ, వడ్డేపల్లి ప్రాంతాల నుంచి వచ్చే విగ్రహాలను బంధం చెరువులో నిమజ్జనం చేయాలని సూచించారు.చిన్న వడ్డేపల్లి చెరువులో నిమజ్జనం పూర్తయిన వాహనాలు ఎనుమాముల రోడ్డు నుంచి నర్సంపేట రోడ్డు వైపు వెళ్లాలి. నిమజ్జ న శోభాయాత్ర జరిగే మార్గాల్లో, నిమజ్జన ప్రదేశాల వద్ద వాహనాలను పార్కింగ్ చేయరాదని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని సీపీ ఎన్. శ్వేత కోరారు.

# బాపట్ల మున్సిపల్ చైర్మన్ సీటును ఎస్ టీ లకు కేటాయించాలి తిరువీధుల శంకర్ ప్రసాద్

బాపట్ల : సెప్టెంబర్ 19 ( ప్రజా వీక్షణం )

శనివారం బాపట్ల జిల్లా,బాపట్ల టౌన్ లోని రైలు పేట లో జరిగిన ప్రెస్ మీట్ లో రాబోయే మునిసిపల్ ఎన్నికలో బాపట్ల మునిసిపల్ చైర్మన్ సీటు ఎస్ టీ లకు కేటాయించాలని టీడీపీ రాష్ట్ర నాయకులు, యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ కోరారు.ఎస్ టీ లకు మునిసిపల్ వార్డులు 2 వుండాలని,కానీ 1మాత్రమే ఉందని,పొన్నూరు,రేపల్లె, నెల్లూరు,కావలి,చీరాల, తిరుపతి,కాళహస్తి మున్సిపాలిటీ లు ఇప్పటి వరకు రోస్టర్ ప్రకారం ఎస్ టీ లకు కేటాయించారని అన్నారు.కావున మా గిరిజనులకు బాపట్ల మునిసిపల్ చైర్మన్ కేటాయించాలని జిల్లా కలెక్టర్ కి,బాపట్ల మునిసిపల్ కమీషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్ కమిషన్ కి,బాపట్ల ఎమ్మెల్యే,ఎంపీ లకు కూడా వినతి పత్రం ఇవ్వాలని యానాది హక్కుల పోరాట సమితి కమిటీ నిర్ణయం తీసుకుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు,యానాది హక్కుల పోరాట సమితి ప్రెసిడెంట్ తిరువీధుల శంకర ప్రసాద్, పల్లిబోయిన కృష్ణ,సీ హెచ్.పోలేరమ్మ, శివయ్య,గువ్వల రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ పర్యాటక దినోత్సవానికి పటిష్ట కార్యాచరణ

## చారిత్రక ప్రదేశాల్లో మౌలిక వసతులు, పారిశుద్ధ్యంపై దృష్టి

## కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం న్యూస్)

ఈ నెల 27న నిర్వహించ నున్న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరిం చుకుని పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధి కారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ చారి త్రక ఆలయాలు, పర్యాటక ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ నెల 24న యోగా, 25 న హెరిటేజ్ వాక్, 26న తెలంగాణ దర్శిని, 27న సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలి పారు. యువ టూరిజం క్లబ్ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని సూచించారు. సమావేశం లో అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఈఓ గిరిరాజ్ గౌడ్, డీఎఫ్ఓ ముకుంద రెడ్డి, ఏసీపీ నరసింహారావు, పర్యాటక శాఖ అధికారి శివాజీ తదితరులు పాల్గొ న్నారు.



# ఆన్‌లైన్ ఆహార విక్రయాల్లో అధిక ధరల వసూళ్లు

## వినియోగదారుల ఫిర్యాదుతో

## ఆహార భద్రత అధికారుల తనిఖీలు



ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం న్యూస్)

వినియోగదారుల ఫిర్యా దుల మేరకు నగరంలోని జెప్టో ఆన్‌లైన్ స్టోర్‌తో పాటు పలు బేకరీలు, బిర్యానీ కేంద్రాల్లో ఆహార భద్రత అధికారులు శని వారం తనిఖీలు నిర్వహిం చారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మౌనిక ఆధ్వర్యం లో జరిగిన తనిఖీల్లో స్వస్తిక్ బ్రాండ్ కారం పొడి ప్యాకెట్‌పై '100% నేచుర ల్' ముద్రణపై ఫిర్యాదు రావడంతో నమూనాలను సేకరించి పరీక్షలకు పంపిం చారు. ఆన్‌లైన్ ఫుడ్ డెలి వరీలో అధిక ధరలు, అద నపు ప్లాట్‌ఫాం ఫీజులు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు కూడా అధి కారుల దృష్టికి తీసుకెళ్లా రు. రూ.130 బిర్యానీని రూ.180 వరకు, రూ.15 ఎగ్ పఫ్‌ను రూ.70 వరకు ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్నా రని వినియోగదారుల ప్రతి నిధులు ఆరోపించారు. ఆహార నాణ్యత, ధరల నిర్ణయం, అదనపు ఫీజుల పై సమగ్రంగా పరిశీలించా లని వారు కోరారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
20 ఆదివారం సెప్టెంబర్ 2026
www.prajaveekshanam.in

# వినాయకుని మండపాలను దర్శించుకొని అన్నదాన కార్యక్రమం









## పాల్గొన్న జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి

## జిన్నారం మాజీ ఎంపీపీలికొలన్ రవీందర్ రెడ్డి

**పటాన్ చేరు : సెప్టెంబర్ 19 ( ప్రజా వీక్షణం)**

బొల్లారం డివిజన్ 272 పరిధిలోని బీరప్ప బస్తీ,కేబిఆర్ కాలనీ,వైయస్సార్ కాలనీ,గాంధీనగర్,ఓల్డ్ విలేజ్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించిన జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ,జిన్నారం మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి ,బొల్లారం మాజీ కౌన్సిలర్లు వి.వేణుపాల్ రెడ్డి ,బి.జైపాల్ రెడ్డి , వట్టిపల్లి శ్రీకాంత్ యాదవ్ ,మాజీ ఎంపీటీసీ అరూర్ రత్నం గారితో కలిసి గణనాధుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తుల కోసం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రాసాదాన్ని వడించారు. అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు...

# ఆధ్యాత్మిక వాతావరణంలో యెహోషువ దశదిన కార్యక్రమం

## యెహోషువ సేవలను మరువలేం.. కుటుంబ సభ్యులు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 19 (ప్రజా వీక్షణం న్యూస్)**

వరంగల్ దేశాయిపేటకు చెందిన ప్రముఖ క్రైస్తవ గాయకుడు, గేయ రచయి త, సంగీత దర్శకుడు ఎస్. కె. యెహోషువ దశదిన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు శనివారం ఆధ్యా త్మిక వాతావరణంలో నిర్వ హించారు. క్రైస్తవ సంఘా ల్లో తన గానంతో, రచనల తో ప్రత్యేక గుర్తింపు పొంది న యెహోషువ ఆకస్మిక మృతి పలువురిని విషాదం లోకి నెట్టింది. జిల్లాలో తొలి సారిగా 'అమెన్ స్టూడియో'ను ఏర్పాటు చేసి ఎన్నో ఆధ్యాత్మిక గీతా లకు రచన, స్వరకల్పన, సంగీతాన్ని అందించిన ఆయన సేవలను ఈ సంద ర్భంగా పలువురు స్మరించు కున్నారు. ఈ కార్యక్రమం లో యెహోషువ పాడిన, రచించిన గీతాలను ఆలపి స్తూ ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆయ నతో తమకున్న అనుబం ధాన్ని, ఆధ్యాత్మిక సేవల ను పలువురు పంచుకు న్నారు. యెహోషువ సతీ మణి, కుమారులు, కుమా ర్తె, ఇతర కుటుంబ సభ్యు లు భావోద్వేగానికి లోన య్యారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు యె హోషువ చేసిన సేవలను కొనియాడుతూ, ఆయన చూపిన ఆధ్యాత్మిక మార్గం లో ప్రతి ఒక్కరూ ముందు కు సాగాలని ఆకాంక్షించా రు. అనంతరం కుటుంబ సభ్యులు పాల్గొన్న వారికి ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.



# పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా వినాయక చవితి వేడుకలు

## రూ.30 లక్షల వ్యయంతో ఆకట్టుకునే ప్రత్యేక సెట్టింగ్..

## గణపతితో పర్యావరణ సందేశం

**కరీంనగర్: సెప్టెంబర్ 19 ప్రజా వీక్షణం.**

వినాయక చవితి వేడుకలను ప్రతి ఏడాది ప్రత్యేకంగా నిర్వహిస్తూ వస్తున్న యశ్వంత్ రెడ్డి ఆధ్వర్యంలోని గణేష్ ఉత్సవాలు ఈ ఏడాది కూడా భక్తులను విశేషంగా ఆకట్టు కుంటున్నాయి. కాలనీ భక్తులు, ప్రజల సహకారంతో నిర్వహిస్తు న్న ఈ ఉత్సవాల్లో భాగంగా 2026లో కరీంనగర్ జిల్లాలోనే ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా భారీ సెట్టిం గ్ను ఏర్పాటు చేశారు.సుమారు రూ.30 లక్షల వ్యయం తో రూపొందించిన ప్రత్యేక సెట్టిం గ్ భక్తులను ఆకట్టుకునేలా తీర్చిది ద్దారు. గణేష్ మండపం చుట్టూ ఏర్పాటు చేసిన అలంకరణలు, విద్యుత్ దీపాలంక రణలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తు న్నాయి. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఆధ్యా త్మిక అనుభూతితో పాటు ఆహ్లాదక ర మైన వాతావరణం కల్పించేలా నిర్వా హకులు ఏర్పాట్లు చేశారు .గణపతితో పర్యావర ణ సందేశం ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించా రు. పర్యావరణానికి హాని కలిగించే పదా ర్థాల వినియోగాన్ని తగ్గించాలనే సందేశా న్ని అందించేలా గణపతిని ప్రతిష్ఠించా రు. వినాయకుడి ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగా హన కల్పించేందుకు నిర్వాహకులు ప్రత్యేకం గా ప్రయత్నిస్తున్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇళ్లలో, పరిసరాల్లో పచ్చదనాన్ని పెంచడ ంతో పాటు కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. భక్తి, సంప్రదా యంతో పాటు సామాజిక బాధ్యతను గుర్తుచేసేలా ఈ ఏడాది ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.2,500 మం ది విద్యార్థుల సందర్శన ఈ గణపతి ఆలయాన్ని ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ, నందిని స్కూల్, సువిద్య స్కూల్, వాల్మీకి స్కూల్ విద్యార్థులు సందర్శించారు. ఆయా పాఠశాలలకు చెందిన సుమారు 2,500 మంది విద్యార్థులు గణపతిని దర్శించుకుని ప్రత్యేక సెట్టింగ్ను వీక్షిం చారు.భక్తుల భాగస్వామ్యంతో ఘనంగా ఉత్సవాలు. భక్తులకు ప్రసాదం కూడా ఉదయం 9 నుండి అర్ధరాత్రి వరకు ఎంత మంది వచ్చినా సరిపడా అన్న వితరణ కార్యక్రమాలు కూడా చేపట్టడం జరుగుతుంది.యశ్వంత్ రెడ్డి ఆధ్వర్యం లో ప్రతి ఏడాది వినాయక చవితి వేడుకలను ప్రత్యేకంగా నిర్వహి ంచడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈసారి కూడా కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవస రమైన ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రాళ్లబండి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహి ంచడంతో పాటు పర్యావరణ పరిరక్ష ణకు ప్రాధాన్యం ఇవ్వడం అభినంద నీయమన్నారు. యశ్వంత్ రెడ్డి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెట్టింగ్ భక్తులను విశేషంగా ఆకట్టుకు ంటోందని పేర్కొన్నారు. గణపతి ప్రతిష్ఠ ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు చక్కటి సందేశాన్ని అందిస్తున్నారని అన్నా రు.భక్తి, సంప్రదాయం, కళాత్మకతతో పాటు పర్యావరణ పరిరక్షణను మేళవించి నిర్వహిస్తున్న ఈ వినాయక చవితి వేడుకలు స్థాని కంగా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.







# వెంకటేశ్వర స్వామి సన్నిధిలో వెలిచాల రాజేందర్ రావు దంపతులు

## శ్రీనివాసుడికి ప్రత్యేక పూజలు భక్తులకు ప్రసాద వితరణ

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించిన రాజేందర్‌రావు దంపతులు

**కరీంనగర్ సెప్టెంబర్ 19( ప్రజా వీక్షణం)**

కరీంనగర్ భక్తి శ్రద్ధలతో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని. ప్రజల సుఖసంతోషాలను కాంక్షిస్తూ వెలిచాల రాజేందర్‌రావు, రేఖ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరీంనగర్ మార్కెట్ రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం సందర్శించిన కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అర్చకులు ఆలయ సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వెలిచాల దంపతులు ఆలయానికి వచ్చిన భక్తులకు స్వయంగా ప్రసాదం పంపిణీ చేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో కరీంనగర్ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు రాజేందర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణ చౌక్, మంచిర్యాల చౌరస్తాలో నూతన ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ బూత్‌లు ప్రారంభం






**కరీంనగర్ సెప్టెంబర్ 19( ప్రజా వీక్షణం)**

నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా తెలంగాణ చౌక్, మంచిర్యాల చౌరస్తాలో ఏర్పాటు చేసిన నూతన ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ బూత్‌లను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించా రు. ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడు తూ.. నగరంలోని రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంతో పాటు నిరంతరం పర్యవేక్షించేందుకు ఈ ఔట్‌పోస్ట్ బూత్‌లు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు. ప్రయాణికులు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది అప్రమ త్తంగా విధులు నిర్వహించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామితో పాటు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య, సబ్–ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు

**కరీంనగర్ సెప్టెంబర్ 19 ప్రజా వీక్షణం**

కరీంనగర్ లోని హనుమాన్ నగర్ బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కాలనీలో ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద.. శనివారం రోజున.. అర్చకులు నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో మహిళలచే గౌరీ, లక్ష్మి,పూజలతో పాటు కుంకుమార్చనలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి.. కాలనీకి చెందిన సుమారు 50 మంది మహిళలు హాజరై.. పూజా కార్యక్రమాల్లో పాల్గొని.. అమ్మవారికి కుంకుమభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులతోపాటు మహిళా భక్తులు ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ... గత 8 ఏళ్లుగా ఇక్కడ వినాయక చవితిని పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగ నిర్వహిస్తామని.. ప్రతి రోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలతో పాటు.. అన్నదాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. అదేవిధంగా చిన్నపిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు.. వివిధ రకాలైనటువంటి ఆటల పోటీలు నిర్వహించి. గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు ఆ గణపతి భగవానుని ఆశీస్సులు కాలనీవాసులందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాడో తెలిపారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ యూత్ సభ్యులు ఇప్పరపల్లి శివ,గరిగే అశోక్, మియాపురం బన్నీ, అంకాల వినయ్, గుర్రం రాహుల్, గౌతమ్, ఆశిష్, కాలనీవాసులు లక్ష్మీ, శ్రావ్య, అనిత, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం ఏర్పాటుచేసిన మహా అన్నప్రసాద కార్యక్రమంలో సుమారు 500 మంది భక్తులు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# రెండోసారి తల్లిదండ్రులైన దీప్‌వీర్.. పండంటి బిడ్డకు జన్మనిచ్చిన దీపిక..!

బాలీవుడ్ స్టార్ జంట రణ్‌వీర్ సింగ్ దీపికా పదుకొనే రెండోసారి తల్లిదండ్రులయ్యారు. సిద్ధి వినాయకుడి గణేశుడి ఆశీర్వాదం తీసుకున్న మరునాడే దీపిక పండంటి పాపాయికి జన్మనిచ్చింది. ఈ తీపి కబురును ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా పంచుకుంది దీప్‌వీర్ జోడీ. ఇప్పటికే వీరికి దువా పదుకొనే సింగ్ అనే కూతురు ఉంది. ఇప్పుడు మరో బుజ్జాయి రాకతో వీరి కుటుంబంలో సంతోషం రెండింతలైంది. బాలీవుడ్ నటి దీపికా పదుకొనె(40) రెండో బిడ్డకు జన్మనిచ్చింది. ఇటీవలే మెటర్నిటీ ఫొటోషూట్ ఫొటోలు పంచుకున్న దీపికకు శనివారం పండంటి ఆడపిల్ల పుట్టింది. ఈ విషయాన్ని దీపిక, రణ్‌వీర్ జంట ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులకు వెల్లడించింది. తమ చిన్నారి కాలి ముద్ర ఫొటోకు.. 'చిన్ని బుజ్జాయికి స్వాగతం' అనే క్యాప్షన్ జోడించిందీ స్టార్ జోడీ. రెండోసారి తల్లిదండ్రులైన దీపిక, రణ్‌వీర్‌లకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తమ గారాలపట్టి దుపా పదుకొనె సింగ్ రెండో పుట్టిన రోజును పునస్కరించుకొని సెప్టెంబర్ 8వ తేదీన దీపిక తన మెటర్నిటీ ఫొటోషూట్‌కు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన విషయం తెలిసిందే.





# హాలీవుడ్‌లో నటించాలని ఉంది.. ఆ సినిమాలో నాకు ఛాన్స్ ఇవ్వండి: విజయ్ సేతుపతి

టాలీవుడ్, కోలీవుడ్ అనే తేడా లేకుండా తన విలక్షణ నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి తన కెరీర్ మరియు రాబోయే ప్రాజెక్ట్‌ల గురించి పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఇటీవల నిథిలన్ స్వామినాథన్ తనకు 'మహారాజా 2' కథను వినిపించారని, ఆ కథ వినగానే తనకు ఎంతగానో నచ్చిందని ఆయన వెల్లడించారు. నిథిలన్ ఒక అద్భుతమైన దర్శకుడని ప్రశంసించిన విజయ్ సేతుపతి, మొదటి భాగం 'మహారాజా' విడుదల కాకముందు కొందరు ఈ సినిమాపై నమ్మకం ఉంచలేదని, కానీ తాను మాత్రం సినిమా విజయం సాధిస్తుందని గట్టిగా నమ్మానని గుర్తుచేసుకున్నారు. ఇక ఈ సినిమాకు సంబంధించి తాజాగా హాలీవుడ్ నుంచి ఓ భారీ ఆఫర్ రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల నిర్మాత తనకు ఫోన్ చేసి 'మహారాజా' సినిమాను హాలీవుడ్‌కు అమ్మేశామని చెప్పారని, ఆ చిత్రంలో హాలీవుడ్ స్టార్ నటుడు మాథ్యూ మెక్‌కానగీ నటించబోతున్నారని తెలిపారన్నారు. ఈ విషయం విన్న వెంటనే తాను ఎంతో థ్రిల్ అయ్యానని, నిర్మాతతో మాట్లాడుతూ 'ఒక సినిమాలో నేను ఉచితంగా నటిస్తాను.. కానీ ఆ హాలీవుడ్ రీమేక్‌లో నాకు కూడా ఒక చిన్న పాత్ర ఇప్పించండి.. నేను అక్కడికి వెళ్లి నటిస్తాను' అని సరదాగా అన్నట్లు విజయ్ సేతుపతి తెలిపారు. తనకు మొదటి నుంచీ హాలీవుడ్‌లో నటించాలనే బలమైన కోరిక ఉందని, తన సినిమా అక్కడకు చేరుకోవడం తనకు ఎంతో ఆనందాన్నిస్తోందని ఆయన మనసులోని మాటలను బయటపెట్టారు. ప్రస్తుతం విజయ్ సేతుపతి చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# విజయ్ వారసుడి అరంగేట్రం.. 'సిగ్మా' ట్రైలర్‌తో అదరగొట్టిన జేసన్ సంజయ్, సందీప్ కిషన్!




తమిళనాడు సీఎం స్టార్ హీరో దళపతి విజయ్ వారసుడిగా సినీ రంగంలోకి అడుగుపెడుతున్న జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'సిగ్మా'. టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించిన అధికారిక ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ట్రైలర్ చూస్తే.. ఇది పూర్తిగా గ్యాంబ్లింగ్, డ్రగ్స్ మరియు ఒక మనీ హైస్ట్ నేపథ్యంలో సాగే రంగుల ప్రపంచం చుట్టూ తిరిగే పర్ఫెక్ట్ యాక్షన్ డ్రామాగా రూపొందినట్లు స్పష్టమవుతోంది. ఇందులో సందీప్ కిషన్ ఒక వైవిధ్యమైన రేడియో జాకీ పాత్రలో కనిపిస్తూనే, మరోవైపు అండర్ వరల్డ్ డాన్‌గా చెలరేగుతున్న సంపత్ రాజ్ సామ్రాజ్యాన్ని దెబ్బకొట్టే సాహసోపేతమైన మిషన్‌లో కనిపించడం విశేషం. ట్రైలర్ అంతటా కనిపిస్తున్న విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు మరియు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేస్తున్నాయి. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన టాలెంటెడ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తుండగా, సంపత్ రాజ్, శివ్ పండిట్, ప్రముఖ కొరియోగ్రాఫర్-నటుడు రాజు సుందరం తదితరులు కీలక పాత్రల్లో తమ నటనతో మెప్పించనున్నారు. ప్రఖ్యాత నిర్మాణ సంస్థ 'లైకా ప్రొడక్షన్స్' పతాకంపై సుభాస్కరన్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్. థమన్ అందిస్తున్న బాణీలు, నేపథ్య సంగీతం ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. మొత్తానికి, అన్ని హంగులను పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మహాత్మా గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2, 2026 న తెలుగు, తమిళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం విడుదలైన ఈ ట్రైలర్ యూట్యూబ్ తో పాటు అన్ని సోషల్ మీడియా వేదికలపై టాప్ ట్రెండింగ్‌లో దూసుకుపోతూ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.



# ది ఇంటర్న్ రీమేక్ కోసం..

అమెరికన్ కామెడీ డ్రామా 'ది ఇంటర్న్' హిందీ రీమేక్ కోసం గత ఐదేళ్లుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అమితాబ్‌బచ్చన్, దీపికా పడుకోన్ ప్రధాన పాత్రల్లో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు ప్రకటన కూడా వెలువడింది. అయితే అనివార్య కారణాల వల్ల ఈ సినిమా ఆగిపోయింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాను మరలా సెట్స్‌మీదకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. అమిత్‌శర్మ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. 'పీకూ' తర్వాత అమితాబ్‌బచ్చన్-దీపికా పడుకోన్ కాంబినేషన్‌లో మరో సినిమా రాబోతుండటం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నది. త్వరలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుందని సమాచారం. హాలీవుడ్ చిత్రాన్ని యథాతథంగా కాకుండా భారతీయ నేపథ్యానికి తగినట్లుగా మార్పులు చేయబోతున్నట్లు దర్శకుడు తెలిపారు. స్వీయ నిర్మాణంలో దీపికా పడుకోన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నదని తెలిసింది. ఓ యువ వ్యాపారవేత్త ఫ్యాషన్ సంస్థను నడిపించే క్రమంలో ఎదురయ్యే ఇబ్బందులు, అదే సంస్థలోకి 70 ఏళ్ల రిటైర్డ్ వ్యక్తి సీనియర్ ఇంటర్న్‌గా చేరడంతో వారిద్దరి మధ్య వృత్తిపరమైన స్నేహం, మానవ సంబంధాలు ప్రధానంగా 'ది ఇంటర్న్' చిత్రాన్ని తెరకెక్కించారు

# అనుకున్న సమయానికి కష్టమేనా?

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ వార్ డ్రామా 'ఫౌజీ' చిత్రాన్ని డిసెంబర్ 3న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజా పరిణామాలను గమనిస్తే ఈ ఏడాది 'ఫౌజీ' విడుదల అసాధ్యమనే టాక్ వినిపిస్తున్నది. బ్యాలెన్స్‌గా ఉన్న వర్క్ కారణంగా ఈ సినిమా డిసెంబర్ బరి నుంచి తప్పుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయంటున్నారు. యాక్షన్ సినిమాలు స్ట్రీమ్ చేయండిప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన రెండు భారీ యాక్షన్ ఘట్టాలను తెరకెక్కించాల్సి ఉంది. వీటికి 40రోజుల కాల్‌షీట్లు అవసరమని చెబుతున్నారు. దీనితో పాటు కొంత ప్యాచ్ వర్క్ కూడా మిగిలి ఉండటంతో మొత్తంగా 50రోజులకుపైగా షూటింగ్ అవసరం ఉంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 3న 'ఫౌజీ' రిలీజ్ కష్టమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వచ్చే ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న ఈ సినిమా ప్రేక్షకులముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయంటున్నారు. అయితే ఇవి కేవలం ఊహాగానాలేనని, ముందస్తు ప్రకటించిన తేదీనే సినిమా విడుదలవుతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. ఈ విషయంలో స్పష్టత రావాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ఇమాన్వి, మిథున్‌చక్రవర్తి, అనుపమ్‌ఖేర్, జయప్రద, భానుచందర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, నిర్మాణం: మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, భూషణ్ కుమార్, రచన-దర్శకత్వం: హను రాఘవపూడి.



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com